**మంచిమాట**

దేవాలయాలలో విగ్రహాలలోకాక నిరుపేదలలో బలహీనులలో ఆపన్నులలో భగవంతుడిని దర్శించేవారంటేనే దేవుడికి ఇష్టం. సాటిమనిషికి సాయం చేయనివాడు భగవంతుడిని బంగారుపూలతో పూజించినా వ్యర్థమే.



నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 51 ఆదివారం, నవంబర్ 16, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## సీఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి




బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా

# ప్రసిద్ధి



- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**నర్మదా, నవంబర్ 15:** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదా లో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని మిగతా2లో...

కూరగాయల సాగుకు

# ప్రోత్సాహం

● కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు ● రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ ● రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్,నవంబర్15:** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది.



వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును మిగతా2లో...

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్






## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

- అనుకోకుండా జరిగిన ప్రమాదమే ...
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి
- ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ

**శ్రీనగర్, నవంబర్ 15:** జమ్మూ కశ్మీర్ నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బ్లాస్ట్‌పై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ స్పందించింది. ఈ పేలుడు ఘటనలో తొమ్మిది ప్రాణాలో కోల్పోయారని.. 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ మిగతా2లో...

ఐరాసాలో సంస్కరణలు

# చేయాలి

- మరింత పారదర్శకంగా పని చేయాలి
- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?



**న్యూఢిల్లీ, నవంబర్ 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హెూదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హెూదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతా మండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో మిగతా2లో...



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నవంబర్15:** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మిగతా2లో...

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం






## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,నవంబర్15:** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే. మిగతా2లో...

విజయం తలకెక్కి

# రెచ్చిపోతున్నారు

- ●బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- ●మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్,నవంబర్15:** విజ యం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయి జాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకు ంటామని ప్రకటించారు. మిగతా2లో...

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీరైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియా పాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్జే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### 'ఏరో ఇంజిన్ రాజధాని'గా
## దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకాను న్నాయని వెల్లడించారు.

## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ సెక్రటరీ (జమ్మూ కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ.. పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనం, చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు.ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదన్నారు. శుక్రవారం రాత్రి 11:20 గంటల ప్రాంతంలో నౌగామ్ పోలీస్ స్టేషన్ లోపల దురదృష్టకర ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందని ఆయన అన్నారు. టెర్రర్ మాడ్యూల్ దర్యాప్తు సమయంలో పేలుడు పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లోని బహిరంగ ప్రదేశంలో సురక్షితంగా నిల్వ చేశారన్నారు. ప్రామాణిక దర్యాప్తు విధానంలో భాగంగా నమూనాలను సేకరిస్తున్న సమయంలో పేలుడు జరిగిందన్నారు. ఫోరెన్సిక్ టెస్ట్ కోసం నమూనా లను సేకరిస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు.హర్యానా ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు అస్థిరంగా, సున్నితంగా ఉన్నాయని.. ఈ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లోఖండే పేర్కొన్నారు. నమూనాలు సేకరిస్తున్న సమయంలో అకస్మాత్తుగా పేలుడు సంభవించినట్లుగా చెప్పారు.

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, నవంబర్ 15:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం సహా ఆ పార్టీ కీలక నేతలు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుము ందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిశారు.

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి.

# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి :నల్గొండ జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడీ,ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు .ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్ధిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోకే నేరుగా జమ చేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్లు, తదితరులు మాట్లాడా

# ఉచిత చేప పిల్లల పంపిణీ లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు



చర్చ:- హుస్నాబాద్: నియోజకవర్గంలో ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మంత్రులు రాష్ట్ర రవాణా శాఖ %ం% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ 5.17 లక్షల రూపాయలతో మూడు లక్షల చేప పిల్లలను విడుదల చేసిన మంత్రులు ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా 253 మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది నియోజకవర్గం మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నారు ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యశాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు03 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ అందించడం జరిగింది అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే వారి గ్రూప్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చి 5 లక్షల రూపాయలు బీమా కల్పిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ అండజేయడం జరుగుతుంది.

# చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారులు ఆదాయానికి పెంచుకోవచ్చని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు



చర్చ :- కరీంనగర్ :చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారులు ఆదాయానికి పెంచుకోవచ్చని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు శనివారం ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్ లో మత్స్యచేపపిల్లలను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నదని, మత్స్య కారుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు.గుత్తేదారులకు ఇవ్వకుండా మత్స్యశాఖ అధికారులతో కలిసి ఆయన చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేపపిల్లల పెంపకాలను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వమే రిజర్వాయర్లు, చెరువుల్లో ఉచితంగానే చేపపిల్లలను వదలాలని ఆదేశించారు. చేపల చెరువులను దళారులకు అప్పగించకుండా మత్స్యకారులే స్వయంగా స్వయంగా చేప పిల్లల పెంపకం చేపట్టాలన్నారు. చెరువుల్లో వదిలిన చేప పిల్లలు పెరిగి పెద్ద అయిన తర్వాత మత్స్యకారులు వాటి విక్రయాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ తద్వారా వారి సంపాదన శక్తిని పెంచుతున్నదన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తున్నదన్నారు.చేపల వేట వృత్తిగా జీవిస్తున్న కుటుంబాల వారి సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలను ఆధునీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తోందని, ఆ కోవలోనే అనంతగిరి అంగన్వాడీ కేంద్రానికి నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన వివరించారు.రేపాకలో..ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, అందులో భాగంగానే డ్రైనేజీల వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఆకుల సత్యం, మాతంగి అనిల్, తీగల పుష్పలత, వెలిచాల జ్యోతితోపాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బస్ స్టేషన్ ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్








చర్చ:- హుస్నాబాద్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన హుస్నాబాద్ బస్ స్టేషన్ ప్రాంతాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు బస్ స్టేషన్ లో భారీ వర్షాల కు నీటమునదంతో శాశ్వత పరిష్కారం చేసేలా అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి బస్ స్టేషన్ వెనుక వైపు ఉన్న డ్రైనేజీలోకి బస్టాండ్ వరద నీరు పోయేలా లింకు కాలువ ఏర్పాటు చేయాలని సూచించారు బస్ స్టేషన్ లో భవిష్యత్తులో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ కమిటీని సందర్శించారు ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు ధాన్యం లోడ్ అయిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు ఇటీవల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేశామని వారి ఖాతాల్లో డబ్బులు కూడా జమ అయ్యాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ ఐలు చందు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చర్చ :- కరీంనగర్ :కుక్క, కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు.చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధులకు అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలు పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారుకుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారీ టీకాలు, గర్భిణీ నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

■ విటమిన్ గార్డెన్ పై దృష్టి పెట్టాలి

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా
- 15 ట్రాక్టర్లు పట్టుకున్న రెవిన్యూ అధికారులు





చర్చ,పెద్దపల్లి: సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి మానేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న15 ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పేరుతో ఎలాంటి అనుమతి లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి నుండి ఉదయం వరకు ఈ అక్రమ ఇసుక దందా కొనసాగుతోంది. అక్రమంగా డంపులు ఏర్పాటు చేస్తూ అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో శనివారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 15 ట్రాక్టర్ల ను పట్టుకొని సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు.ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్ .ఐ వినోద్ తెలిపారు.ం

# రాజీవ్ యువ వికాస్, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం



చర్చ :- కరీంనగర్ : డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి. రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికే ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకము కొరకు అర్హులైన దరఖాస్తు చేసుకున్న యువతను నేటి వరకు ఎందుక ఎంపిక చేట్టలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి ప్రశ్నించారు. స్థానిక గంగాధర డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశాన్ని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి. సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికే ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు 4000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి నేటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారంలో రాకముందు ప్రకటించి నేడు స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల ద్వారా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ చేయాలని నిబంధనలు ఉన్నాయి కానీ గత ప్రభుత్వము నేటి ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు భర్తీ చేయడంలో విఫలమవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాజీవ్ యువ వికాస్ పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుద్యోగ యువతను తక్షణమే ఎంపికలు నిర్వహించి స్వయం ఉపాధి కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వల్ల ఉన్న ఉద్యోగుల మీద అదనపు భారం పడి ఇబ్బంది పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనబడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రానైట్ లాంటి పరిశ్రమలలో స్థానిక యువతకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ చిరంజీవి రఘు విగ్నేష్ రాహుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు చట్టాలపై అవగాహన




చర్చ, కొత్తగూడెం:పడాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ సేఫ్టీ వీక్ లో భాగంగా శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా చిన్నారులకు వ్యక్తిగత భద్రతపై తల్లిదండ్రులకు, ఫోక్సో చట్టంపై పిల్లలకు అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నెంబరు 1098 ద్వారా కలిగే లాభాలను వివరించారు. అనంతరం విద్యార్థులు కాలనీ వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యస్.రమేష్, ఉపాధ్యాయులు బి.భద్రమ్మ, పడాల చారిటబుల్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ షబానా, షకీల్ పాషా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారతీయ ఆదివాసి స్వాతంత్ర సమరయోధులు బిర్సా ముండా

- 22 ఏళ్ల వయసులోనే బ్రిటిషర్లపై యుద్ధం ప్రకటించిన పోరాట యోధుడు బిర్సా ముండా
- బిర్సా ముండా జయంతిని భారత ప్రభుత్వం జన్ జాతీయ గౌరవ దివస్ గా ప్రకటించింది...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





చర్చ :- కరీంనగర్ :భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా , ఆదివాసీ స్వాతంత్ర సమరయోధులుగా బిర్సా ముండా చరిత్రలో నిలిచిపోయారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు కట్ల రాజు కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిర్సా ముండా జయంతి , జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుమని పాతికేళ్లయిన రాకముందే ఆంగ్లేయులపై పిడికిలి బిగించి వీరోచిత పోరాటం చేసిన గిరిజన యోధుడు బిర్సా ముండా అని తెలిపారు. ముఖ్యంగా నేటి బీహార్, జార్ఖండ్ అటవీ ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలి నేరియన్ ఉద్యమానికి బిర్సా ముండా సారథ్యం వహించి, యుద్ధం ప్రకటించారన్నారు. బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా చరిత్ర పుటలో నిలిచిపోయారన్నారు. కనీసం పాతికేళ్ల వయసు నిండకుండానే ఆయన బ్రిటిషర్లపై చేసిన వీరోచిత పోరాటాల వల్ల ఈ ఘనత సాధ్యమైందన్నారు. బిర్సా ముండా ధైర్యసాహసాలను స్మరించుకుంటూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీ బిర్సా ముండా జయంతి రోజును జన్ జాతీయ గౌరవ దివస్ గా ప్రకటించిందన్నారు. మోది ప్రభుత్వం బిర్సా ముండా స్ఫూర్తితో ముందు కొనసాగుతుందని తెలిపారు. మోదీ ప్రభుత్వ దశాబ్ద పాలనలో గిరిజన సాధికారతలో నూతన అధ్యాయం ప్రారంభమైందన్నారు. గిరిజనుల బలమైన భవిష్యత్తు కోసం బాటలు వేసిందన్నారు. గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం సమగ్ర విధానం తెచ్చి గణనీయమైన మార్పులను తీసుకువచ్చిందన్నారు.ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ల రాజుకుమార్ జిల్లా జనరల్ సెక్రటరీ మొగిలి శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ నడిగడ్డ సాయి, నిఖిల్ గుగులోతు తిరుపతి నాయక్, జి. లక్ష్మణ నాయక్, మూడవత్ సంతోష్ చౌహాన్, కుడిదల అవినాష్ లతోపాటు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన




చర్చ, కొత్తగూడెం :కొత్తగూడెం పరిసర ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను తీర్చి దిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఆదివారం జరిగే మెగా జాబ్మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఅండ్పి కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే వలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం వర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య,
గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రేడ్ లు అందించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు చలసాని సాంబశివరావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణయ్య, సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్,సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, తుమ్మల అభిమానులు, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## రగ్గుల పంపిణీ చేసిన తుమ్మల అభిమానులు



చర్చ:- అశ్వారావుపేట :తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ శానిటరీ వర్కర్ కీ 55 రగ్గులను పంపిణి చేశారు. తుమ్మల అభిమానులు మాట్లాడుతూ తు



మ్మల లాంటి నాయకుడు ఇంకా ఎన్నో జన్మ దిన వేడుకలు జరుపుకోవాలని సుఖ సంతో షాలతో నిండు నూరేళ్లు ఉండలాని ఇలాంటి నాయకుడు ప్రజల్లో ఉంటే ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకి అందేలా చేస్తా రని అన్నారు. తన రాజకీయ ప్రారంభం నుండి రాష్ట్ర అభివృద్ధికి ఎంత గానో కృషి చేశారని పదవలు ముఖ్యం కాదు ప్రజా సంక్షేమమే ముఖ్యం అనుకునే నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగా ళ్లపు చెన్నకేశవ రావు, మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు , జేష్ఠ సత్యనారాయణ చౌదరి, సంకురాత్రి సతీష్, జల్లిపల్లి దేవరాజు, సత్యవరపు బాల గంగధర్,
బాణాలు నారాయణ, నార్లపాటి రాజశేఖర్, సీతారాం మరియు శానిటేషన్ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## దేశభక్తి పెంపొందించే దిశగా సంస్కర్తలు ముందుకు రావాలి

- శ్రీ సరస్వతీ శిశు మందిర్ విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు
- లక్ష రూపాయలు అభివృద్ధిపనులకు ప్రకటించిన విద్యా సంస్కర్త
- మానవ విజ్ఞానానికి విశ్వరూపమే చదువు

కొత్తగూడెం జిల్లా : మానవ విజ్ఞానానికి విశ్వరూపమే చదువు,అందుకొరకు విద్యా సంస్కర్త లు బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి దోహద పడాలని శ్రీసరస్వతీ శిశు మందిరాల విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు విద్యా సంస్కర్తలైన ప్రబంధ కారిని కమిటీ సమితి సంచాలకుల సమా వేశములో సూచించారు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ను విభాగ్ అధ్యక్షులు కార్యవర్గం శనివారం సందర్శించింది. విభాగ్ అధ్యక్షులు శ్రీమాన్ దేవకి వాసుదేవ రావు శిశు మందిర్ అభివృద్ధిపై దిశా నిర్దేశం చేశారు పాఠశాల అభివృద్ధి పనుల నిమిత్తం లక్ష రూపాయలను ఆయన ప్రకటించారు పాఠశాల ఒక ఇల్లు వంటిదని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల వంటి వారిని ,విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించే విధంగా విలువలతో విద్యను అందించుటలో శ్రీ సరస్వతి విద్యా మందిరాలు నిలయాలై నిలిచాయని ఆయన కొనియాడారు. శిశు తరగతి నుండి పాఠశాల విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించాలని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అలవాడే విధంగా ఆచార్యులు తీర్చిదిద్దాలని ఆయన సూచించారు పాఠశాల ప్రబంధ కారినికమిటి అధ్యక్షులు శంకర్ బాబు కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి ఆర్ఎస్ రామానుజం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న తీరును ఆయన ప్రశంసించారు. విలువతో కూడిన ఆధ్యాత్మిక విద్యను అందించడం శిశు మందిరాలు ముందు వరసలో నిలుస్తున్నాయని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు శ్రీ సరస్వతి శిశు మందిరాల మండల జిల్లా స్థాయిలో ఉన్న విద్యాసంస్కర్తలు పాఠశాలల అభివృద్ధిలో




భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు విద్యా సంస్కర్తలు పాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్లు ప్రకటించడం పై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యా అభివృద్ధికి విద్యా సంస్కర్తలు ముందుకు రావాలని



ఆయన సూచించారు విభాగ్ ప్రభారి నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు విద్య విషయం సాంస్కృతిక విషయాలపై దిశా నిర్దేశం చేశారు శిశుమందిర్ ప్రబంధ కారి కమిటీ లో అధ్యక్షులుగా తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో ,అభివృద్ధి పనుల్లో ముందువరుసలో నిలచిన కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి , కోశాధికారీ ఆర్ఎస్ రామానుజమ్ ల పట్టుదల ప్రశంసనీయమని అన్నారు. విభాగ్ అధ్యక్షులు గా బాధ్యత తీసుకున్న నాటినుండి శ్రీమాన్ దేవకి వాసుదేవ రావు కృషి ప్రశంసనీయమని ఆయన అభివర్ణించారు అనంతరం ఆచార్యులతో బహుభాష ప్రావీణ్యం పై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి కరవెల్లి వెంకట శ్రీనివాసరావు, పాఠశాల ప్రబంధ కారిని కమిటి అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి ఆర్ఎస్ రామానుజమ్ విభాగ్ సహకార దర్శి పిల్లి రాజేశ్వరరావు సలహా కమిటీ సంచాలకులు ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్ ,డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,త్రినాధ్ ,బోగ నారాయణ అయిత ప్రకాష్ రావు, శైక్షనిక్ ప్రముఖ్ కృష్ణమూర్తి, పాఠశాల ఆచార్యులు పాల్గొన్నారు

## క్రమశిక్షణ వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది

- వనవాసీ విద్యార్థులకు చలికోట్లను అందించిన రాహుల్ విద్యార్థులు
- అభినందించిన రాహుల్ విజ్ఞాన్ ప్రిన్సిపాల్ వర్మరాజు

చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:క్రమ శిక్షణ వ్యక్తిని ఉన్న తులుగా తీర్చిదిద్దుతుందని, ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రిన్సిపాల్ వర్మరాజు అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాహుల్ విజ్ఞాన్ పదవ తరగతి విద్యార్దులు తమ పాకెట్ మనీ నుండి చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయం విద్యార్దులకు చలికోట్లు, టవల్స్ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ వర్మరాజు విద్యార్దులను ఉద్దేశించి ప్రసంగించారు. పెద్దలు, ఉపాధ్యాయులు అంద చేస్తున్న సూచనలు, సలహాలను విద్యార్థులు జాగ్రత్తగా గమ నించి వాటిని పాటించడం ద్వారా ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జీవితంలో అంది వచ్చిన అవకాశాలను సద్విని యోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమతోపాటు రాహుల్ విద్యాలయం విద్యార్దులకు పాఠశాల వ్యవస్దాపకులు డాక్టర్ డిఎన్ కుమార్ప్రతిభ దంపతులు ఆదర్శనీయులని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్లలోని విద్యార్దులకు ఉత్తమ విద్యను అం దచేసేందుకు 2000 సంవత్సరంలో పాఠశాలను ప్రారంబించి ఇక్కడి వారికి నాణ్యమైన విద్యను అందచేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో అనేకమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచారని




వివరించారు. నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్దులు, అనాధలు, సింగిల్ పేరెంట్స్ ఉన్న విద్యార్దులను గ్రామానికి ఒకరు లేదా ఇద్దరినే తమ నిలయంలో చేర్చుకుని వారిని క్రమపద్ధతిలో పెరిగి సమాజానికి ఉపయోగపడేవారిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. నిలయ కమిటీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందని ఫలితంగానే విద్యార్దులు ప్రైవేటు బాట పడుతున్నారని అన్నారు. పేదవాడిని నాణ్యమైన విద్య అందినప్పుడే సదరు విద్యార్ధికి న్యాయం



జరుగుతుందని తెలిపారు. వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ తమ సంస్ద ద్వారా చదువు మానేసిన డ్రాపవుట్స్కు విద్యాబుద్దులు నేర్పుతున్నామని వెల్లడించారు. గిరిజనుల కొరకు 1952లో ఉమ్మడి మధ్యప్రదేశ్లోని జస్పూర్లో ఆరుగురు విద్యార్దులతో ప్రారంభమైన సంస్ద నేడు 254 ఆవాసాలను ఏర్పాటు చేసి వేలమంది విద్యార్దులకు వసతి కల్పిస్తోందని వెల్లడించారు. రాహుల్ విజ్ఞాన్ విద్యార్దులు చిన్ననాటి నుండే సేవా భావం కలిగి ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్ర మంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయకమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, రాహుల్ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ ఎంవిఎల్ నర్సింహారావు, ఉపాధ్యాయులు సునీత, బోస్, మాధురి, ఉస్మాన్, శ్రీదర్ బాబు, సౌజన్య, ఆనంద్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భగవాన్ బిర్స ముండా జయంతి వేడుకలు

చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:ఆదివాసీ జేఏసీ ఆధ్వ ర్యంలో శ్రీ భగవాన్ బీర్సముండా జయంతి వేడుకలు శనివారం చర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ మాట్లాడుతూ బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు సత్కరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించి ందన్నారు. 18వ శతాబ్దంలో ఆదివాసులపై ఆంగ్లేయులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమానికి తెరలేపిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకుడు బిర్సా ముండ అన్నారు. ఆ మహనీయుడిని గుర్తు చేసుకుంటూ యువత ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు, గిరిజనుల స్వాతంత్ర యుద్ధ దిక్సూచి, ప్రేమతో ప్రజల హక్కుల కోసం



అహర్నిశలు పోరాడిన మహనీయుడు బీర్స ముండ అని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం, నిస్వార్థ సేవా మార్గం, పోరాటం గిరిజనుల గౌరవం, అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధతతో ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం అన్నారు. ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు, హక్కుల సంస్కృతి, సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ, నూగూరు తాలూకా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, ఆదివాసి మహిళా నాయకురాలు భీరబోయిన రాణి, గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఆదివాసి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ ఇర్ప ప్రకాష్, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, మాజీ మత్స్య సొసైటీ చైర్మన్ శ్యామల లక్ష్మణ్, ఆదివాసి సీనియర్ ఉద్యమకారులు యాలం నరసింహారావు, కారం విజయ్, పొడెం జగదీష్, బిరబోయిన శేఖర్, మడకం రాజశేఖర్, తాటి శ్రీను, ఇరుప రామకృష్ణ, కనితి శ్రీను, యలగాల త్రిమూర్తులు, యలకం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని, అదేవిధంగా జన్ జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండ జయంతి జరుపుకోవడం కూడా గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలు ఉన్నా మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా, విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి



చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు. మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని



నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి షేక్ అబ్దుల్ రెహ్మాన్, డివైఎస్ఓ పరంధామ రెడ్డి, ఎన్సిసి నయాబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్, ప్రోగ్రాం ఆఫీసర్ కె. భాను చందర్, కన్వీనర్ పి.భిక్షపతి, కో%-%కన్వీనర్ బి.గోపికృష్ణ, బి.ప్రభాకర్ రెడ్డి, జాగృతి



యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగుల వర వేదిక

- కొత్తగూడెం క్లబ్లో నేడే మెగా జాబ్ మేళా
- తరలివస్తున్న 65కి పైగా కంపెనీలు
- మూడు వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న ఐదు వేల మంది
- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి సంస్థ సౌజన్యంతో శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా ఆదివారం జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మేళాకు రిజిష్టేన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు. ఈ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వారా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ సౌకర్యమే కాకుండా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునేందుకు కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్మేళాలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్మేళాకు దిగ్గజ సాఫ్ట్వేర్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిష్టేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెం లో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ కూనంనేని సాంబశిరావు నేతత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు. జాబ్మేళాపై విస్తత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్మళా కోసం కొత్తగూడెం క్లబ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే పని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయవడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజ్ తో కలిసి జాబ్‌మేళా ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# వారోత్సవాల్లో భాగంగా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన







**చర్చ, కొత్తగూడెం:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 2వ రోజైన శనివారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ గ్రంథాలయ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయ కార్యదర్శి కరణకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొనగా, వివిధ పాఠశాలల నుంచి సుమారు 400 పైగా విద్యార్థిని విద్యార్థులు పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కరుణకుమారి మాట్లాడుతూ పుస్తక పఠనంలోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని కథ పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్రలను చదివాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు జ్ఞానం పెంపొందించే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, వారి ఖాళీ సమయంలో గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని కోరారు. అనంతరం గ్రంథాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేసి, పుస్తక ప్రాధాన్యతను చాటి చెప్పారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో, గ్రంథాలయాలు నేటి దేవాలయాలు అంటూ నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల అధ్యాపకురాలు పద్మా, గ్రంథపాలకురాలు జి.మణిమృదుల, మధుబాబు, రుక్మిణి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# ఆదీవాసి ప్రజల సంక్షేమం, అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

- అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు, కిష్టారంపాడు, వీరాపురం, రాళ్ళపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరిగూడెంలో శనివారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఓఎస్డి నరేందర్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. దోమల వలన డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లె కంపెనీ వారికి ఈ సందర్బంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# వసతి గృహాము నిర్మాణం కొరకు శంకుస్థాపన ఎమ్మెల్యే జారే



**చర్చ:- ములకలపల్లి :** ములకలపల్లి లో 3.25 కోట్ల రూపాయల వ్యయం తో బాలురు వసతి గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అదేవిధంగా నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంని ప్రారంభోత్సవం చేశారు అంతరం జారే మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు,

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాము వారి ఆధ్వర్యంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, అంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు ములకలపల్లి రైతువేదికలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మువ్వా ప్రత్యేక పూజలు



**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలో గల ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం టిజి ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడి పూజలో పాల్గొని మెట్టు పూజ చేసి జ్యోతులు వెలిగించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కాలేజ్ కరస్పాండెంట్ కూసంపుడి మధు, ఆలయ కమిటీ నిర్వాహకులతో ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ, రాగాల చంద్ర రెడ్డి, గాదె నాగు, తోట కిరణ్, ఉబ్బల వెంకటేశ్వర రావు, విష్ణు రెడ్డి, కాల్నేని సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా ఈ కిడ్స్ ఎస్ఎల్సి



**చర్చ, పాల్వంచ:** నారాయణ పాఠశాల, నెహ్రూ నగర్‌లో ఈకిడ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సి) శనివారం ఘనంగా నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు తమ తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు.




నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమాదేవి జూమ్ ద్వారా ప్రదర్శనలను వీక్షిస్తూ మాట్లాడుతూ, "ఈ చిన్న చిన్న అడుగులు భవిష్యత్తు బంగారు కలలకు శ్రీకారం" అన్నారు.

జీఎం గోపాలరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నేతృత్వ సమావేశం పిల్లల భవిష్యత్తుకు పటిష్ట పునాది వేస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం ఎజీఎం రాంకీ మాట్లాడుతూ ప్రీప్రైమరీ స్థాయిలో ఇలాంటి సమావేశాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు.

ఆర్అండ్‌డి హెడ్ సంగీత మాట్లాడుతూ విద్యార్థులు తమ అభ్యాస అనుభవాలను తల్లిదండ్రులతో పంచుకోవడం బాధ్యతాభావం, అంకితభావానికి నిదర్శనం అన్నారు. ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించిన తల్లిదండ్రులు నారాయణ యాజమాన్యాన్ని అభినందించారు.కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి, కోఆర్డినేటర్ నీలిమ, ప్రిన్సిపాల్ పూరేటి నరసింహరావు, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ట్రైనర్ నరేష్, ఆర్ట్ క్రాఫ్ట్ యామిని, ఏవో వీర, పీఈటీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను అశ్వరదించిన సండ్ర



**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు మండల పరిధిలో గల బత్తులపల్లి గ్రామానికి చెందిన బొగ్గుల వసంత రెడ్డి ,ధనలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు సాయి ప్రసన్నారెడ్డి, సంగీతాల వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెదకంటి రామకృష్ణ, కొర్ర రాములు, కొర్ర కృష్ణ, బొగ్గుల రామిరెడ్డి, సిహెచ్ కిరణ్,తల్లపురెడ్డి శివరాం రెడ్డి,శ్రీనివాస రెడ్డి,శీలం వెంకట రెడ్డి,ఉపేంద్ర,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.?

## ఘనంగా భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్చజి పాల్వంచ :** పాల్వంచలోని కొమరం భీమ్ భవనంలో ఆదివాసి గిరిజన విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూబిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు స్మరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ దివస్ ప్రకటించిందిభారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయిఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆదివాసి సీనియర్ నాయకులు సోయం సత్యనారాయణ, సోయం కోటేశ్వరరావు, కోరేం రమేష్, పద్దం నాగరాజు, కొర్స దుర్గారావు, సోయం బాలు,సోయం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బీ.ఆర్.ఎస్ మండల కన్వీనర్ గా జుజ్జూరి



**చర్చ:- అశ్వారావుపేట :** పార్టీ నిర్మాణం లో భాగంగా ఎంతో కాలం నుండి జిల్లాలో ఉన్న మండల మరియు పట్టణ అధ్యక్షుల పదవుల స్థానంలో ఎవ్వరు లేక మండల స్థాయిలో నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసే వారు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఅర్ దృష్టి కి తీసుకెళ్లడంతో స్పందించి వెంటనే అన్ని మండలాలకు నియమించే ప్రక్రియలో భాగంగా జిల్లా బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అధ్యక్షుడు మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండల పార్టీ కన్వీనర్ గా జుజ్జురి వెంకన్న బాబు ఏకగ్రీవంగా కన్వీనర్ గా నియామకం చేయడం జరిగుంది.అశ్వారావుపేట మండల పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ జిల్లాలోని అన్ని మండలాల పట్టణ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయుటానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు.జిల్లాలో ఎన్నిక ఏదైనా సరే విజయం చేకూరే వరకు కష్టపడి పనిచేయాలని వంద శాతం గెలుపు గుర్రాలకే స్థానిక ఎన్నికలలో టిక్కెట్స్ ఇస్తామని టిక్కెట్ల కోసం పైరవీలు చెయ్యవలసిన అవసరం లేదు పోటీ చేయాలని ఉత్సాహం మీకు ఉంటే మీ పూర్తి వివరాలతో ధరఖాస్తును నియోజక వర్గ ఇంచార్జిలకు గాని మండల మరియు పట్టణ అధ్యక్షులకు గాని జిల్లా పార్టీకి గాని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు బీ ఆర్.ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక



## రాష్ట్ర వ్యవసాయ శాఖావ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు







చర్చ:- అశ్వారావుపేట.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ , కో- ఆపరేషన్, మరియు టెక్స్ టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట నియోజ కవర్గంలోని అన్ని మండలాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుకున్నారు. అనంతరం నాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవ చేయటం జరిగింది ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా పంట కొనుగోలు చేస్తామని తెలియజేయడమైనది అంతరం రైతులతో కలిసి తుమ్మల పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభకాంశాలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వ్యక్తి ఖాతాలో రూ.3 లక్షల నగదు స్వాహా

- పలు దపాలుగా ఫోన్ ఫేం ద్వారా నగదు నగదు విత్ డ్రా
- సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కేసు నమోదు



చర్చ, సత్తుపల్లి:చనిపోయిన వ్యక్తి ఖాతా నుంచి ఫోన్ ఫేం ద్వారా పలు దపాలు గా నగదు విత్ డ్రా చేసి కాజేసిన సంఘటన సత్తుపల్లి పట్టణంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సత్తుపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు సత్తుపల్లి పట్టణ పరిధిలోని హనుమాన్ నగర్ కు చెందిన కిన్లీ వాటర్ బాటిల్ ఫ్యాక్టరీ లో ఉద్యోగిగా పనిచేసిన ఆలేటి ప్రసాద్ (45) మూడు నెలల క్రితం అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందగా స్థానికగా ఓ బ్యాంక్ లో ఆలేటి ప్రసాద్ కు చెందిన బ్యాంక్ అకౌంట్ ను ఫోన్ పే ద్వారా రూ. 3 లక్షల రూపాయలు పలు దపాలు గా విత్ డ్రా చేయగా ప్రసాద్ కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక బ్యాంకు వెళ్లి నగదు విత్ డ్రా చేసేందుకు ప్రయత్నించగా అకౌంట్లో ఉన్న నగదు బదిలీ అయినట్లు బ్యాంకు మేనేజర్ తెలపగా వారి కుటుంబ సభ్యులు వెంటనే సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు మెయిన్ రోడ్ నందు గల ఈ నేల 1.తేది న ఆన్లైన్ మనీ ట్రాన్స్ఫర్ కేంద్రం నుంచి రూ.48.వేలు నగదు విత్ డ్రా చేసిన సమయంలో సీసీ కెమెరాలు నమోదైన ఛాయాచిత్రం ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అమరజీవి గట్టుపల్లి తిరుపతిరావు కు ఘన నివాళి అర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



చర్చ, కొత్తగూడెం:నిస్వార్థ ప్రజా నాయకుడు అమరజీవి గట్టుపల్లి తిరుపతిరావని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు కొనియాడారు శనివారం నాడు సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గట్టుపల్లి తిరుపతిరావు అనారోగ్యంతో మరణించారు వారి భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు చింతూరు వెంకటరావు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసు,కారం పుల్లయ్య లు సందర్శించి ఎర్రజెండా కప్పి వారు ఘన నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్నవరం గ్రామంలో గ్రామంలో జన్మించిన తిరుపతిరావు సిపిఎం పార్టీ నిర్మా ణం చేయడంలో కీలకపాత్ర పోషించారు, రెండు సార్లు సుబ్బంపేట పంచాయతీకి ఎన్నికై నిస్వార్థంగా సేవలు అందించారు, ఆయనకు ప్రజల గుండెల్లో చిరస్థాయిలో మర్చిపోని విధంగా ఆయన పని చేశారన్నారు, తన చివరి శ్వాస వరకు సిపిఎం పార్టీ లో కొనసాగుతూ అమరుడయ్యారన్నారు,, గట్టుపల్లి తిరుపతి రావు మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకి, వారి కుటుంబానికి ,తీరని లోటని వారన్నారు, ఆయన ఆశయాలను సాధిస్తామని నినదించారు, ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, పొడుపుగంటి సమ్మక్క,బి. నవీన్, ఊకే రామకృష్ణ, దేశి బాబురావు, బి ఆర్ ఎస్ నాయకులు సోయం రాజారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## యోగతో శరీరం ఉత్తేజం, రోగ నిరోధక శక్తి పెంపు : కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం




చర్చ :- కరీంనగర్ :లయన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మధుమేహంపై అవగాహన కోసం పోలీసు సిబ్బందికి (నవంబర్ 2 నుండి 15 ) 15 రోజుల యోగా కార్యక్రమం నిర్వహణ

వరల్డ్ డయాబెటిక్ అవగాహనా నెల సందర్భంగా నిర్వహణలయన్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో మధుమేహం (డయాబెటిస్)పై ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా 15 రోజుల పాటు నిర్వహించిన యోగా కార్యక్రమం నేడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అస్త్ర కన్వెన్షన్లో ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) శ్రీ గౌస్ అలాం, ఐపీఎస్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా యోగాసనాలు వేసి అందరినీ ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, యోగా చేయడం వల్ల?శరీరం ఉత్తేజంగా పనిచేస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరగడంతో పాటు,మధుమేహం వంటి అనేక రోగాలను నయం చేయడానికి మరియు వాటి నివారణకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ఐ శ్రీధర్ రెడ్డి, సమన్వయకర్త శ్రీ రాధాకృష్ణ, లయన్ హన్మండ్ల రాజిరెడ్డి , డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎస్. కోదండరాం,ఎనుగుర్తి రమేష్ ,సింగం రాజు, ముత్యాల రమేష్ మరియు మర్రి రాజేందర్ లతో పాటు ఇతర ప్రముఖులు, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం చెల్లించాలి

- రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం డిమాండ్




చర్చ, సత్తుపల్లి:కల్లూరుమండలం పరిధిలో చెన్నూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలు తుఫానుల కారణంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటలకు సమగ్ర మద్దతు ధర ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు .ఒక్కో ఎకరాకు 10 నుండి 14 క్వింటాళ్లు దిగుబడి వచ్చే పత్తి రెండు క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చిందని అన్నారు. పండిన ఈ కొద్ది పంటను కూడా సి సి ఐ నిబంధనలను మార్చి రైతుల వద్ద ఉన్న పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .గత సంవత్సరం వరి పంటకిస్తున్న బోనస్ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని గత సంవత్సర బోనస్సు ఈ సంవత్సరం ఇవ్వాల్సిన బోనస్సు రైతులకు తక్షణమే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సయుక్తా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం జిల్లా కేంద్రంలో రైతుల ప్రదర్శన ఉంటుందని అన్నారు. పంటలకు సమగ్ర మద్దతు ధర లేకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం ఆర్థికంగా నష్టపోతున్నారని ఎరువులను రైతులకు పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం కూడా మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పి రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నారని ఆయన విమర్శించారు .కేరళలో వామపక్ష ప్రభుత్వం అధికారం ఉందని అక్కడ రైతులకు ప్రభుత్వం అనేక రకాల రాయితీలు ఇస్తూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తూ రైతులను ఆదుకుంటుందని, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం రైతాంగని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తుఫాను వల్ల రైతులు పంటలు నష్టపోయిన వాటికి సర్వే చేసి నష్టపరిహారం చెల్లించవలసి ఉందని అటువంటి పనిని ప్రభుత్వం చేపట్టలేదని వారు విమర్శించారు. పంటలకు సమగ్ర మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు ప్రతి సంవత్సరం ఆర్థికంగా తీవ్రమైన నష్టానికి గురవుతున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎంతో కొంత ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందనిఅన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకొని నష్టపోయిన పంటలకు రైతులకు నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాదల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జునరావు రైతులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి దారేది నిర్మాణ పనులతో దారి మళ్ళింపు

- సరైన చర్యలు చేపట్టిని అదికారులు
- సూచిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు
- దారి తెలియక వాహదారుల అగచాట్లు భారీగా ట్రాపిక్ జాం
- అసౌకర్యాల నడుమ రాజన్న దర్శనం








చర్చ ,వేములవాడ:దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు సాగుతున్న నేపథ్యంలో భక్తులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. ముఖ్యంగా సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనాలు రాకపోకలు అస్తవ్యస్తంగా మారాయివేములవాడ దేవస్థానం పరిసరాల్లో జరుగుతున్న పనుల కారణంగా భక్తుల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏ దారి మూసి ఉందో, ఏ దారి ద్వారా వెళ్లాలన్నదానిపై స్పష్టమైన సైన్ బోర్డులు లేకపోవడం వల్ల భక్తులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో దేవస్థానం వైపు వస్తున్న వాహనదారులను ఒక కానిస్టేబుల్ అడ్డుకోవడంతో అక్కడ చిన్న ఉద్రిక్తత నెలకొంది. లోపలికి పంపితే లోపల ఉన్న సిబ్బంది తిరిగి అనుమతించకపోవడంతో వాహనదారులు, కానిస్టేబుల్ మధ్య వాగ్వాదం చెలరేగింది.సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ట్రాఫిక్ను క్లియర్ చేసి వాహనాలను వెనక్కి మళ్లించారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

- ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు







చర్చ, సత్తుపల్లి:కల్లూరు పట్టణం కేంద్రంలో టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యవసాయ చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదినము పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఎఏంసి చైర్మన్ బాగం నీరజాదేవి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంత్రి తుమ్మల జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ రైతు ఆపద్బాంధవుడు నిరంతర శ్రామికుడు మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదినం పురస్కరించుకొని టిటిడి కళ్యాణ మండపంలో తిరువూరు శంకర్ నేత్ర వైద్యాలయం వారిచే అన్ని రకాల కంటి జబ్బులకు సుమారు 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఏ ప్రాంతము చూసిన ఆయన మార్క్ కనపడుతుందని అన్నారు. ప్రజల సంక్షేమము పట్ల నిరంతరం పాటుపడే వ్యక్తిని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు లక్కినేని కృష్ణ, శ్రీమన్నారాయణ,బంకా బాబు,మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,సీనియర్ నాయకులు ఏనుగుసత్యంబాబు,బైర్లకాంతారావు,యాకూబ్అలి, మర్సకట్ల బాలరాజు,మచ్చ వెంకటేశ్వరావు, పెద్దబోయనశ్రీనివాసరావు,ఆల్లకుంటనరసింహారావు,ఉబ్బనరాంబాబు,నోటీ కృష్ణారెడ్డి, కుంచాల గురవయ్య,ఎనుముల రాము,కంచపోగు ఉపేందర్, కొత్తపల్లి వీరేంద్ర పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధి పై అవగాహనర్యాలీ




చర్చ, సత్తుపల్లి:ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్యకాంత్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య కాంత్ మాట్లాడుతూ ప్రజలకు మధుమేహ వ్యాధి నివారణపై పాటించవలసిన ఆరోగ్య పద్ధతుల గురించి వివరించడం జరిగినదని తెలిపారు.మధుమేహ వ్యాధి లక్షణాలలో ప్రధానంగాఅధిక దాహం ,తరచుగా మూత్రం రావడం,ఎక్కువగా ఆకలి వేయటం,అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం,నీరసం త్వరగా అలసట చెందటం, కంటి చూపు మసకబారటం, తరచుగా ఇన్ఫెక్షన్లకు గురి అవ్వటం ముఖ్యంగా చర్మవ్యాధులు మూత్రపిండాల వ్యాధులు బారిన పడటం జరుగుతుందని తెలిపారు.

### తీసుకోవలసిన జాగ్రత్తలు

మధుమేహ వ్యాధి విషయంలో సమయానుకూలంగా రక్త పరీక్షలు చేయించుకోవడం వైద్యులు చెప్పిన మందులు తీసుకోవడం ఉపవాసాలు మానివేయటం సొంత వైద్యం చేసుకోకుండా ఉండటం బరువును నియంత్రించుకోవడం


పొగ ,మద్యం సేవించడం మానివేయాలని ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు తప్పనిసరిగా నడవాలని తెలియజేసారు. మధుమేహ నివారణ కొరకుశరీర బరువును నియంత్రించుకోవడం చక్కెర ,స్వీట్లు ,కూల్డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానివేయాలని తెలిపారు. కూరగాయలు,ఆకుకూరలు, గింజలు ఎక్కువగా తీసుకోవటం,పనిఒత్తిడి తగ్గించుకునే విధంగా ఉండటం ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం

మొదలైన వాటిని ప్రతిరోజూ పాటిస్తూ మంచి ఆహారం తీసుకొని జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఈ యొక్క మధుమేహ వ్యాధినీ నియంత్రించుకోవడం సులభ మార్గం అన్నారు.ఇట్టి విషయంపై ప్రజలందరూ మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉన్నట్లయితే ఆరోగ్యంగా ఉండగలరని తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ రామారావు,సీహెచ్వో రాణి, స్టాఫ్ నర్స్ సుహాసిని సిబ్బంది చార్లెస్ ,అనూష, అక్తర్, దుర్గ , లాలయ్య పాల్గొన్నారు.

# విశ్వశాంతి విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంపీ రాం సహాయం రఘురాం రెడ్డి, మంత్రి తుమ్మల

- జాతి సమైక్యతను పెంచింది.
- వందేమాతర గీతానికి 150 ఏళ్లు అయిన సందర్భంగా అవగాహన పోటీలు.



**చర్చ, సత్తుపల్లి:** బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతానికి150 ఏళ్ళు అయిన సందర్భంగా హైదరాబాదుకు చెందిన గాంధీ విజ్ఞాన్ ప్రతిస్టాన్, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న8,9,10తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు15వ తేదీ( శనివారం) భక్త రామ దాసు కళాక్షేత్రంలో బహుమతులు అందజేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ అతిథులుగా బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో వందేమాతరం జాతిని జాగృతం చేసింది. జాతీయ ఐక్యతకు దోహదపడింది. దేశ ప్రజలను ఏకతాటిపై నడిపింది. దేశ ప్రజల మధ్య ఐక్యత ,ప్రేమ, తదితర విలువలు బలపడ్డాయని పేర్కొన్నారువిశ్వశాంతి లో 8 మందికి బహుమతులు."భారత దేశాన్ని జాగృతం చేసిన వందే మాతరం- జాతీయ సమైక్యత " అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సత్తుపల్లి డివిజన్ నుంచి విశ్వశాంతి విద్యాలయానికి చెందిన 8,9 తరగతులకు చెందిన 8 మంది బహుమతులు సాధించారు. వారిలో వెన్నెల, ఉషశ్రీ, నాగ రక్షిత, వైష్ణవి, కావ్య , నాగ వర్షిని, మానస, మైత్రి విజేతలుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.


కార్యక్రమంలో గాంధీ విజ్ఞాన్ ఫౌండేషన్, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ నిరా ్వహ కులు సంజీవరెడ్డి, సంతోష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముకమామిడి గ్రామంలో వర్చువల్ విద్యాలయం ఆవిష్కరణ









**చర్చ:- ములకలపల్లి :**=ґకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారే, ఎంపీ రఘురాం రెడ్డిగిరిజన ప్రాంతాల విద్యా అభివృద్ధికి కొత్త మైలురాయిగా నిలిచేలా, ములకలపల్లి మండలం ముకమామిడి గ్రామంలో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు. గిరిజన విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది కీలక భాగమని ప్రధాని పేర్కొన్నారు.

పాఠశాల ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం స్థానికుల్లో ఉత్సాహంప్రధానమంత్రి వర్చువల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరయ్యారు. వారి రాకతో పాఠశాల ఆవరణ సందడిగా మారి, గిరిజన ప్రాంతానికి విద్యా పరంగా ఇది పెద్ద వరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, గిరిజన పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవాన్ని జాతరలా మార్చారు. పాఠశాల భవనం, హాస్టల్, క్రీడామైదానం, స్మార్ట్‌క్లాస్ రూములు వంటి ఏర్పాట్లను చూసిన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

### "గిరిజన అభివృద్ధికి ప్రాధాన్యం" ఎంపీ రఘురాం రెడ్డి

ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ "ప్రధాని మోదీ గిరిజన ప్రాంతాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నారు. విద్య ద్వారా గిరిజన సమాజ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని చర్యలను కేంద్రం తీసుకుంటోంది. ములకలపల్లిలో ఏర్పాటు చేసిన ఈ ద్వారా వందలాది మంది పిల్లలకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం లభిస్తుంది," అని అన్నారు.

### "గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు పునాది" ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ"ముకమామిడి గ్రామంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ ఏకలవ్య మోడల్ స్కూల్ గిరిజన విద్యార్థుల జీవితాల్లో కీలక మార్పులు తీసుకురాబోతోంది. స్మార్ట్ క్లాస్‌రూములు, డిజిటల్ ల్యాబ్‌లు, క్రీడా విభాగాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వంటి సదుపాయాలు సమగ్ర విద్యను అందిస్తాయి. గిరిజన పిల్లల భవితవ్యాన్ని మార్చే శక్తి ఈ పాఠశాలకుంది," అని పేర్కొన్నారు.

### పాఠశాల ప్రత్యేకతలు


1000 మందికిపైగా విద్యార్థులు చదువుకునే సామర్థ్యం
పూర్తిస్థాయి రెసిడెన్షియల్ సదుపాయాలు
డిజిటల్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీ
స్మార్ట్ బోర్డులతో కూడిన డిజిటల్ క్లాస్‌రూములు
బాలురు బాలికల కోసం వేర్వేరు హాస్టల్ బ్లాకులు
క్రీడామైదానం, జిమ్, ఇండోర్ స్పోర్ట్స్ సదుపాయాలు
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రారంభంతో గిరిజన ప్రాంతంలో ఉన్నత విద్యకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బొప్పాయి పండ్లే కాదు, విత్తనాలను కూడా తినవచ్చని మీకు తెలుసా వీటితో ఎన్ని లాభాలు కలుగుతాయంటే



బొప్పాయి పండును తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చాలా మంది ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. అయితే బొప్పాయి పండ్లే కాదు, వాటిల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ఈ పండును తిన్న తరువాత వాటిల్లో ఉండే విత్తనాలను పడేస్తారు. కానీ పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలోని విత్తనాలను కూడా మనం తినవచ్చు. ఇవి ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటే మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బొప్పాయి పండ్లలోని విత్తనాలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ విత్తనాలను రోజూ మనం పావు టీస్పూన్ మోతాదులో నేరుగా అలాగే తినవచ్చు. ఇలా తినలేమని అనుకునేవారు ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి తినవచ్చు. ఆ పొడిని మనం రోజూ తినే ఆహారాలపై చల్లి కూడా తినవచ్చు. ఇలా తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..బొప్పాయి పండ్లలో మాదిరిగానే వాటి విత్తనాల్లోనూ పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో ఉండే ప్రోటీన్లను సరిగ్గా జీర్ణం చేస్తుంది. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. అతిగా భోజనం చేసినప్పుడు కూడా ఈ విత్తనాలను తింటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. అజీర్తి సమస్య తలెత్తదు. ఈ విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం సమస్యను తగ్గిస్తుంది. పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తుంది. లివర్, కిడ్నీల ఆరోగ్యానికి..ఈ విత్తనాల్లో యాంటీ పారాసైటిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులు నశిస్తాయి. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. పొట్టలో పురుగులు ఉన్నవారు ఈ విత్తనాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. బొప్పాయి విత్తనాలను తినడం వల్ల కిడ్నీలు, లివర్ ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోయి అవి శుభ్రంగా మారుతాయి. ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు డీటాక్సిఫయింగ్ గుణాలను సైతం కలిగి ఉంటాయి. కనుక కిడ్నీలు, లివర్ శుభ్రంగా మారుతాయి. కిడ్నీలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి ప్రభావం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ విత్తనాల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు.ఎలా తినాలి..?బొప్పాయి విత్తనాలు ఘాటైన, చేదైన రుచిని కలిగి ఉంటాయి. ఆవాల రుచిలా అనిపిస్తాయి. అయితే ఈ విత్తనాలను తినడం ప్రారంభిస్తే వీటిని ముందుగా తక్కువ మోతాదులో తినాలి. తరువాత మోతాదును పెంచవచ్చు. ముందుగా 3 లేదా 5 విత్తనాలను లేదా పావు టీస్పూన్ విత్తనాలను నేరుగా తినవచ్చు. నేరుగా తినలేకపోతే ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని అరటీస్పూన్ మోతాదులో తినవచ్చు. దీన్ని మీరు తీసుకునే స్మూతీలు, పెరుగు, తేనెతో కలిపి తీసుకోవచ్చు. ఈ విత్తనాల పొడి ఘాటుగా ఉంటుంది కనుక కారం, మిరియాలకు ప్రత్యామ్నాయంగా కూడా దీన్ని ఉపయోగించవచ్చు. సలాడ్స్, సూప్‌లు, వేపుళ్లు వంటి వాటిపై ఈ విత్తనాల పొడిని చల్లి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. బొప్పాయి విత్తనాలను గర్భిణీలు, పాలిచ్చే తల్లులు తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడే వారు కూడా ఈ విత్తనాలను తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ బొప్పాయి విత్తనాలను తింటుంటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు



గర్భం దాల్చిన మహిళలు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాలన్న విషయం అందరికీ తెలిసిందే. వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆ ఆహారం శిశువు ఎదుగుదలకు, పుట్టుక లోపాలు రాకుండా ఉండేందుకు సహాయం చేయాలి. అలాంటి ఆహారాన్నే గర్భిణీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారి ఆహారంపై వైద్యులు, పోషకాహార నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అయితే గర్భిణీలు కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం పూర్తిగా మానేయాలి. లేదంటే శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పుట్టుక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు ఏ ఆహారం తీసుకోవాలనుకున్నా డాక్టర్ సలహా పాటిస్తే ఉత్తమం. లేదా పోషకాహార నిపుణులను సైతం సంప్రదించవచ్చు.గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను అసలు తినకూడదు. తింటే వారికి పుట్టబోయే పిల్లలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. రెడీ టు ఈట్ ఫుడ్ అంటే ప్యాక్‌లో ఉండే ఆహారాలను కొద్దిగా నీళ్లు కలిపి లేదా వేడి చేసి లేదా నూనె కలిపి వండేవి అన్నమాట. అలాంటి ఆహారాలను కేవలం కొన్ని నిమిషాల్లోనే వండవచ్చు. అలాంటి ఆహారాలనే తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక గర్భిణీలు చేపలు, రొయ్యలను తినడం మానేయాలి. ఎందుకంటే అవి సీ ఫుడ్ జాబితాకు చెందుతాయి. ఆ ఆహారంలో పాదరసం అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ఆహారాలు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిది.పచ్చి కోడిగుడ్లు..గర్భిణీలు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కూడా తినకూడదు. అలాంటి ఆహారాలను తప్పనిసరిగా తినాల్సి వస్తే కచ్చితంగా బాగా ఉడికించి తినాలి. కీమా రూపంలో తీసుకుంటే మేలు జరుగుతుంది. గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ కోడిగుడ్లను పచ్చిగా తినకూడదు. అలాంటి గుడ్లలో సాల్మొనెల్లా బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. ఇది తల్లికి, శిశువుకు ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కనుక పచ్చి గుడ్లను తినకూడదు. బాగా ఉడకబెట్టిన గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఇవి అనేక పోషకాలను అందిస్తాయి. గర్భం దాల్చిన మహిళలు టీ, కాఫీలను అధికంగా తాగకూడదు. వీటిల్లో ఉండే కెఫీన్ ఆరోగ్యానికి హాని చేస్తుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యంపై కెఫీన్ దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక టీ, కాఫీలను అతిగా సేవించకూడదు.మొలకలు..గర్భిణీలు మొలకెత్తిన గింజలను తినవచ్చు. కానీ నేరుగా తినకూడదు. మొలకల్లో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉంటుంది. కనుక వాటిని శుభ్రంగా కడిగి పెనంపై కాస్త వేయించి తింటే మేలు జరుగుతుంది. మొలకలకు కాస్త నెయ్యి కలిపి తింటే ఇంకా ఎంతో ఉపయోగం ఉంటుంది. గర్భిణీలు పాలను తాగే విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. పాలను బాగా మరిగించి తాగాల్సి ఉంటుంది. లేదంటే సరిగ్గా జీర్ణం కావు. పాలను తాగితే అందులో తాగాలి.

# రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా

## ప్రత్యేక తీవ్ర సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్






**చర్చ :- కరీంనగర్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అన్ని ఇఆర్ఓలు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు.ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్‌లుఅభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు.కు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ





**చర్చ, ములకలపల్లిబీ మండలంలోని :**జగన్నాధపురంలో అయ్యప్ప స్వాములు పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కన్నె స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి కలిశ పూజలు వైభవంగా జరిపారు. భక్తి గీతాలతో ఎంతో భక్తి శ్రద్ధలతో స్వాములు నాట్యం ఆడుతూ భక్తులను పరవశింప జేశారు. పడిపూజ అనేది అయ్యప్ప స్వామికి చేసే ఒక ప్రత్యేకమైన పూజ. ఈ పూజ ద్వారా కష్టాలను తొలగించి, జీవితంలో సంతోషం, ఆనందం మరియు శ్రేయస్సు పొందడానికి భక్తులు అయ్యప్ప దేవుడిని ఆశీర్వాదం కోరుకుంటారు. పడిపూజ కలిశపూజ నూజివీడు లక్ష్మణరావు గురుస్వామి ఏర్పాటు చెయ్యగా, భక్తులకు అనుముల సత్యనారాయణ భిక్ష, అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ప్రమాదానికి గురైన కార్మికుడిని పరామర్శించిన యూనియన్ నాయకులు





**చర్చ, సింగరేణి కొత్తగూడెం:**ఇటీవల ప్రమాదానికి గురైన వెంకటేష్‌ఖని పోథ ఆఫ్‌లోడింగ్ కంపెనీలో వోల్వో డ్రైవర్‌గా పనిచేస్తున్న అచ్చయ్యను కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆఫ్ లోడింగ్ ఇన్‌చార్జి తోకల రాంచందర్ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ మేడిపల్లి కరుణాకర్ మాట్లాడుతూ అచ్చయ్యకి, వారి కుటుంబ సభ్యులకి ధైర్యం తెలియజేస్తూ వైద్యం పూర్తయ్యేంత వరకు యాజమాన్యమే ఖర్చులు భరించాలని డిమాండ్ చేశారు. తిరిగి ఉద్యోగానికి వచ్చేంతవరకు జీతం మొత్తాన్ని సొదా యాజమాన్యమే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ విభాగం ఇంచార్జ్, సెంట్రల్ కమిటీ మెంబర్ భాష బోయిన రవికుమార్, శ్రావణ్ పాల్గొన్నారు.ం

# రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా

## ప్రత్యేక తీవ్ర సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్చ కలెక్టరేట్ :** ఐ డి ఓ సి కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం లో జరిగిన దిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఈ రోజు తెలంగాణలోని అన్ని ఇఆర్ఓలు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షిం చారు.ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్ లు అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు.%x×=%కు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఎలక్షన్ ట్రెయినర్ సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అగ్ర నేతలు అక్రమాలకు పాల్పడ్డారు



**మెదక్ జిల్లా, నవంబరు 15:** మాజీ మంత్రులు కేటీఆర్‌హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్‌నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (శనివారం) మెదక్ జిల్లాలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో పర్యటిస్తున్నానని వివరించారు. సోషల్ మీడియాలో మాత్రమే బీఆర్ఎస్ ఉందని. అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోయిందని విమర్శలు చేశారు.కేటీఆర్ ప్రజల్లోకి రావాలి. మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా మానేసి ప్రజల్లోకి రావాలని సూచించారు. బీఆర్ఎస్ కేడర్ వేలమంది తమతో టచ్‌లో ఉన్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని. ఇప్పుడు వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నల వర్షం కురిపించారు. తామే ప్రధాన ప్రతిపక్షంగా పనిచేస్తామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారని. కానీ కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితోనే తాము ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు కవిత.రైతులను బలిచేస్తున్నారు.'బీఆర్ఎస్‌కు చెందిన పెద్ద రైతుల కోసం చిన్న రైతులను బలిచేస్తున్నారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో ఉండటంతోనే రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని రైతులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, నవీన్ రావు ఓ ల్యాండ్ కోసం ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. వీరంతా కేసీఆర్‌ను తప్పుదోవ పట్టించి అక్రమాలకు పాల్పడ్డారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కౌడిపల్లి ఎస్టీ బాలుర వసతి గృహం పేరిట రూ 1.5 లక్షల కిరాయి వస్తోంది. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఈ హాస్టల్‌ను మార్చాలి. ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. కోటి ఇవ్వాలి. లేదంటే భూమికి భూమి ఇవ్వాలి' అని కవిత సూచించారు.హరీశ్‌రావు నిర్లక్ష్యం చేశారు. 'కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్‌రావు ఉన్నారని. ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేశారు. ఎత్తు పెంచితే కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు పోతున్నాయి. మెదక్ జిల్లాలో అభివృద్ధి దారుణంగా ఉంది. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఉద్యమ కారులను ఏనాడూ పట్టించుకోలేదు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి. మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారు. మెదక్ జిల్లాలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత ఇబ్బంది పడుతోంది' అని కవిత విమర్శించారు.బతుకులు మారలేదు. 'కాళేశ్వరం ద్వారా మెదక్ జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు నీళ్లు రావాలి.. ఒక్కచుక్క కూడా నీళు రాలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదు. జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు తెలియవు. సామాజిక తెలంగాణ సాధనే మా లక్ష్యం. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కొంత అభివృద్ధి జరిగింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏమి చేయలేదు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయి. ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తోంది' అని కవిత ఉద్ఘాటించారు.

# మేడారం భక్తులకు అలర్ట్ నవంబర్ 16 నుంచి ప్రత్యేక బస్సులు



**మేడారం:** తెలంగాణలో మేడారం జాతర కు చాలా ప్రాధాన్యత ఉంది. లక్షలాది మంది భక్తులు ఈ జాతరకు తరలి వస్తుంటారు. అయి తే ఈ జాతర ప్రతి ఏటా జరగదు. రెండేళ్లకు ఒకసారి జరుగు తుంది. దీంతో అమ్మలను దర్శించుకుని.. మొక్కులను చెల్లించుకునేందుకు ఏపీ, తెలంగాణ నుంచే కాక పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. వచ్చే సంవత్సరం అనగా 2026 జనవరిలో మేడారం జాతర జరగనుంది. జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ జాతర జరగనుంది ఈక్రమంలో తెలంగాణ ఆర్టీసీ.. భక్తులకు శుభవార్త చెప్పింది. నవంబర్ 16 నుంచే మేడారానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ వివరాలు..వచ్చే సంవత్సరం అనగా 2026, జనవరిలో నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతర కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేందుకు సిద్ధం అవుతోంది. జాతర వచ్చే సంవత్సరం జరగబోతుంది. కానీ భక్తులు మాత్రం.. ఇప్పటి నుంచే వెళ్లి అమ్మలను దర్శించుకుంటారు. ఈ క్రమంలో మేడారం వెళ్లే భక్తుల కోసం నవంబర్ 16 నుంచే ప్రత్యేక బస్సులు నడపనున్నారు. అది కూడా హనుమకొండ నుంచి. ఈమేరకు ఆర్టీసీ అధికారులు ఒక ప్రకటన చేశారు.హనుమకొండ నుంచి మేడారం జాతరకు వెళ్లాలనే భక్తుల కోసం.. రేపటి నుంచి అనగా నవంబర్ 16 నుంచి ప్రత్యేక బస్సులు ప్రారంభం అవుతాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తుల రద్దీకి అనుకూలంగా వీటిని కేటాయిస్తామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ శుక్రవారం ప్రకటించారు. హనుమకొండ నుంచి మేడారానికి ఉదయం 6.10 గంటల నుంచి రాత్రి 8.20 గంటల వరకు.. అలానే మేడారం-హనుమకొండకు ఉదయం 5.45 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రత్యేక బస్సులకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే.. హనుమకొండ బస్టాండ్‌లో 24 గంటలపాటు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలానే మేడారం వెళ్లే ప్రత్యేక బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని వరంగల్ ఆర్ఎం తెలిపారు. హనుమకొండ నుంచి మేడారం వెళ్లే పల్లె వెలుగు సర్వీసుల్లో పెద్దలకు రూ.130, పిల్లలకు రూ.80 ఛార్జీలుగా నిర్ణయించారు. అలానే ఎక్స్‌ప్రెస్ బస్సులో పెద్దలకు రూ.180, పిల్లలకు రూ.110 ఛార్జీ ఉంటుందని ఆర్ఎం వివరించారు. అలానే వచ్చే ఏడాది జరగబోయే మేడారం జాతర కోసం తెలంగాణ నుంచి 4 వేల బస్సులు నడిపించబోతున్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్ ఇకపై మెనూలో



**సిద్దిపేట జిల్లా, నవంబరు 15 :** గురుకుల విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మటన్, చికెన్‌లాగా.. ఇప్పటి నుంచి చేపలు కూడా మెనూలో ఉండేలా.. చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరతో కూడిన భోజనం కూడా ఉండాలని తన దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకువచ్చారని గుర్తుచేశారు.చేప పిల్లల పెంపకంలో పొరపాట్లు: మంత్రి పొన్నం ప్రభాకర్‌మంత్రి శ్రీహరి ఆకాంక్షలకు అనుగుణంగా గురుకుల మధ్యాహ్న భోజన మెనూలో చేపల కూరతో కూడిన భోజనాన్ని వడ్డించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. (శనివారం) హుస్నాబాద్‌లో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేప పిల్లల పెంపకంలో గత ప్రభుత్వంలో కొన్ని పొరపాట్లు జరిగాయని విమర్శించారు. చేప పిల్లల సైజు చిన్నగా ఉండటంతో కొంత ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.హుస్నాబాద్‌కు ఇప్పుడు మూడు లక్షల చేప పిల్లలు ఇచ్చామని వివరించారు. ఇంకో 60 వేల చేప పిల్లలు ఇవ్వాలని సంబంధిత మంత్రి వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. ఎల్లమ్మ చెరువుని సందర్శించడానికి వచ్చే టూరిజం పర్యాటకులు చేపలు కొనుక్కునేలా చేపల మార్కెట్ ఉండాలని సూచించారు. అక్కన్నపేట ఫోర్ లైన్ రోడ్డుకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్.గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధి జరిగేలా గోపాల మిత్రలు ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కరించాలని మంత్రి శ్రీహరిని కోరుతున్నానని పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించాలని మంత్రి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా ఉన్న మోడరన్ చేపల మార్కెట్‌ను కూడా పూర్తి చేయాలని కోరారు. ఇక్కడ వెటర్నరీ పోస్టును వెంటనే మంజూరు చేయాలని మంత్రి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తా: మంత్రి వాకిటి శ్రీహరివెను కబడిన వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.122.22 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో 84 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలని రాష్ట్రంలో ఉన్న 26వేల చెరువుల్లో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నాయని వివరిం చారు మంత్రి వాకిటి శ్రీహరి.చేపల ఉత్పత్తి కేంద్రాలని పెంచి గణనీయంగా ఇతర ప్రాంతా లకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మని వెల్లడించారు. అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడా ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యానించారు. గుర్తింపు పొందిన మత్స్యకారులకు రూ.1.40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకువచ్చామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో హాస్టల్స్‌లో ఉండేలా మధ్యాహ్న భోజనంలో చేపల వంటకం అమలు అయ్యేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే ఎలా



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజం, గుండాయిజం మొదలుపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమరి ్శంచారు. బీఆర్ఎస్ కార్యకర్తపై జరిగిన దాడిని ఖండించారు. తాము పదేండ్లు అధికారంలో ఉన్నామని, ఎన్నో ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందినా ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వలే ప్రతిపక్షాలపై దాడులు చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ రహమత్‌నగర్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను కేటీఆర్ పరామర్శిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవ్వరూ దిగులు చెందొద్దని, కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తను కంటికిరెప్ప లా కాపాడుకుంటామని చెప్పారు. ఆపదొస్తే అన్ని వేళల్లో అండగా ఉంటాని తెలిపారు. తమ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలన్నారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తమకు గతంలో 80 వేలు ఓట్లు వస్తే ఈ ఉప ఎన్నికలో 75 వేల ఓట్లు వచ్చాయని, ఇన్ని కుట్రలు, రిగ్గింగ్ చేసినా మా ఓట్లు కేవలం 5 వేలు మాత్రమే తగ్గాయన్నారు. కచ్చితం గా భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియోజకవ ర్గంలో గులాబీ జెండా ఎగరవేసి తీరుతామని స్పష్టం చేశారు.తాను అహంకారం తగ్గించుకో వాలన్న రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ చేసిన విజయోత్స వ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గతంలో మేము అనేక ఉప ఎన్నికలు గెలిచాము, కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. అందుకని ఆ పార్టీ గుర్తును గాడిద మీద వేసి ఊరేగించా మా అని ప్రశ్నించారు. ఒక్క ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత ఎగిరి పడడం అవసరం లేదని చురకలంటించారు. ఎవరిది అహంకారమో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. జూబ్లీహిల్స్ నేతలు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించానున్నామని చెప్పారు. కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రాజ్యాంగబద్ధంగా గెలిచినట్లు నటించిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు అని రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి చాలా సర్వేల్లో రేవంత్ రెడ్డి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం కంటే నవీన్ యాదవ్‌కు ప్రాబల్యం ఎక్కువ అని తేలింది. మళ్లా నేను(రేవంత్ రెడ్డి) గెలిచినట్లు ప్రజలను మభ్య పెడుతున్నారు. ఒక వేళ నిజంగా ఆయన నేతృత్వంలో పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు ఎందుకు టికెట్ ఇవ్వలేదు. ఎంఐఎం నుంచి ఓడిపోయినా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. అంటే మీ పార్టీ గెలుస్తదన్న నమ్మకం నీకే లేదు అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు.కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీజేపీ గణేశ్‌ను పట్టుకొచ్చిటికెట్ ఇచ్చారు. గద్దర్‌ను వాడుకుని ఆయన బిడ్డకు ఉప ఎన్నికలో టికెట్ ఇవ్వలేదు. గద్దర్ మీద గౌరవం ఉంటే, ప్రజాపాలనపై విశ్వాసం ఉంటే గద్దర్ బిడ్డ వెన్నెలకు టికెట్ ఇవ్వాలి. గణేశ్‌కు టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లో కూడా అజారుద్దీన్‌కు టికెట్ ఇవ్వకుండా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. సొంత పార్టీలో ఉన్న వారిని ఖతం చేస్తూ బీజేపీ, ఎంఐఎం వారితో కొమ్ముకాస్తున్నారు రేవంత్ రెడ్డి. జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలిచాడు.. రేవంత్ రెడ్డి గెలవలేదు.. నా పథకాలు అమలు చేయకపోయినా గెలిచానని రేవంత్ రెడ్డి అనుకుంటే పొరపాటు అని దాసోజు శ్రవణ్ సూచించారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్ చేసిన దుండగులు



**హైదరాబాద్ :** సైబర్ నేరగాళ్లు తెలంగాణ హైకోర్టుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తున్న క్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ ఓపెన్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులను ఆశ్రయించారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులు అనే బెట్టింగ్ సైట్ ఓపెన్ అవుతోంది అంటూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ నెల 11వ తేదీన ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. 11వ తేదీనే హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెబ్‌సైట్ హ్యాక్ చేసిన వారిని కనుక్కునే పనిలో పడ్డారు. వెబ్‌సైట్‌లోని సమస్యను క్లియర్ చేశారు. తెలంగాణ హైకోర్టుకు చెందిన ఈ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రతీ కేసుకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంటాయి. 'ఈ కేసులు' ఎప్పుడు ఉంటాయన్న దానితో పాటు జడ్జీల వివరాలు కూడా అందుబాటులో ఉంటాయి. వెబ్‌సైట్ హ్యాక్ అయిన విషయం గురించి ఐటీ టీమ్ రిజిస్ట్రార్‌కు సమాచారం ఇచ్చింది. రిజిస్ట్రార్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఐపీ అడ్రస్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పడ్డారు.

# లొంగిపోవడానికి సిద్ధమైన మావోయిస్టు నేత 30 సంవత్సరాల తర్వాత



**ములుగు జిల్లా :** మావోయిస్టు పార్టీలకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. గత కొంతకాలం నుంచి మావోయిస్టు కీలక నేతలందరూ వరుసగా లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టు నేత కొయ్యాడ సాంబయ్య అలియాస్ గోపన్న అలియాస్ ఆజాద్ లొంగిపోతున్నట్లు గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రచారంపై ఆయన కుటుంబసభ్యులు స్పందించారు. సాంబయ్య లొంగిపోతున్నట్లు ధ్రువీకరించారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడానికి చెందిన సాంబయ్య మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్నారు. పలు కారణాల వల్ల ఆయన లొంగిపోవడానికి సిద్ధమయ్యారు.కేంద్ర ప్రభుత్వం మావోయిజాన్ని తుడిచిపెట్టడానికి కంకణం కట్టుకుంది. మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిజాన్ని లేకుండా చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. ఎదురు తిరిగిన మావోయిస్టులను ఏరిపారేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది మావోయిస్టులు లొంగిపోతున్నారు. సీనియర్లు కూడా లొంగిపోతుండటంతో దేశంలో మావోయిజం మెల్ల మెల్లగా క్షీణిస్తోంది.

# పటేల్ స్ఫూర్తి కోసం కృషి చేద్దాం



**నాగర్ కర్నూల్:** భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం దేశంలో ఉన్న 560 కి పైగా స్వతంత్ర రాజ్యాలను తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సామంత రాజులను భారతదేశంలో విలీనం చేసి భారతదేశం ఐక్యతను పటిష్టపరిచారని, అదే స్ఫూర్తితో మనమంతా కూడా భారత దేశంలో ఏకతాను సాధించేందుకు కృషి చేద్దామని గుజరాత్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఫార్మర్ యశ్వంత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, అనంతరం భారతదేశ ఐక్యతను చాటి చెప్పిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్(%ఖుతీఖుతీ ఖుశ్రీశ్రీఖుఎష్ఖుఱ జూఃవశ్రీ%) 150వ జయంతి ఉత్సవాలను యావత్ భారత దేశంలో సంవత్సరం పొడవునా నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించి అక్టోబర్ 26న ప్రారంభించారని తెలిపారు.నేటి యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం ఐక్యతను చాటి చెప్పేందుకు చేసిన కృషిని వివరించేందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను భారత యువజన క్రీడామంత్రిత్వశాఖ ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత భారత ఐక్యతను కొనసాగిస్తూ 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ ఆర్థిక సంపన్న దేశంగా తీర్చిదిద్దేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందులో మనమంతా కూడా భాగస్వాములై ఐక్య భారతదేశం ఆత్మ నిర్భర దీక్షిత్ భారత్ గా మార్చేందుకు మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావుమాట్లాడుతూ అభివృద్ధికే బీహార్ ప్రజలు పట్టం కట్టారని, వారసత్వ రాజకీ యాలకు, జంగిల్ రాజ్యానికి తాము వ్యతిరేకమని అభివృద్ధికి మద్దతిస్తామంటూ తీర్పు ఇచ్చారని, ఇకమీదట రాబోయే ఏ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇదే తీర్పును ఇస్తారనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ఫలాలు నాగర్కర్నూల్ జిల్లాలో కూడా కొనసాగుతున్నాయని వివరించారు.

# విద్యార్థినులకు సురక్షితమైన వాతావరణం సృష్టించడమే స్యాక్ టెక్నాలజీస్ లక్ష్యం



**హైదరాబాద్ :** తెలంగాణ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులకు సురక్షితమైన వాతావరణం అందించే దిశగా సఖి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ యత్నిస్తోంది. ఈ క్రమంలోనే గురుకులాల్లో మాసిక వ్యర్థ నిర్వహణను ప్రోత్సహించే దిశగా.. స్మోక్‌లెస్ సైకిల్ %-% పాత్ టు జీరో వేస్ట్ అనే కార్యక్రమాన్ని నార్సింగిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రారం భించారు. పర్యావరణ హితమైన యూనిట్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
నవంబర్ 16, 2025


# ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి అరుదైన పురస్కారం



**రాజమండ్రి, నవంబరు 15 :** కామన్ హెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొన్నానని రాజమండ్రి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడటం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సదస్సులో తనకు రెండు అరుదైన గౌరవాలు లభించాయని ఉద్ఘాటించారు. శనివారం)రాజమండ్రిలో పురందేశ్వరి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.అణుశక్తి కి సంబంధించి అణుబాంబులు తయారు చేయాలని భారతదేశం ప్రకటించిందని గుర్తుచేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించటం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని చెప్పుకొచ్చారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని వివరించారు. పొగాకు రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో తాను మాట్లాడానని తెలిపారు.కొవ్వూరులో రెండు రైళ్లు, అనపర్తిలో జన్మభూమి రైలు హాల్ట్ సాధించామని నొక్కిచెప్పారు. మొంథా తుఫాను ప్రభావంతో వాటిల్లిన నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని పేర్కొన్నారు. అలాగే, గోదావరి పుష్కరాలపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో శాఖాపరమైన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాలపై వెంటనే అంచనాలు రూపొందించాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలు జారీ చేశారు.


# ఏపీ మద్యం కుంభకోణం అనిల్ చోకరా అరెస్ట్



**అమరావతి, నవంబరు 15 :** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ49 అనిల్ చోకరా ను నిన్న(శుక్రవారం) ముంబైలో అరెస్టు చేశారు సిట్ అధికారులు. ఆయనను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించి విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. (శనివారం) విజయవాడ ఏసీబీ కోర్టులో అనిల్ చోకరాని హాజరుపరచనున్నారు సిట్ అధికారులు. ఏ1 కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏ7 ముప్పిడి అవినాశ్‌రెడ్డిలకు సంబంధించిన బ్లాక్ మనీని వైట్‌గా మార్చడంలో అనిల్ చోకరా కీలక నిందితుడుగా ఉన్నారని సిట్ అధికారులు తెలిపారు.కాగా, ముంబై కేంద్రంగా షెల్ కంపెనీల ద్వారా నిధులను చట్టవిరుద్ధంగా అనిల్ చోకరా మళ్లించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ ధనాన్ని మద్యం సిండికేట్‌లకు, అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించడానికి ఉపయోగించారని దర్యాప్తులో నిర్ధారించారు. రూ.77.55 కోట్లను ఆదాన్, లీలా, స్పై నుంచి ముంబైకి చెందిన నాలుగు షెల్ కంపెనీల ద్వారా బ్లాక్ మనీ మార్పిడి చేసినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. చట్టానికి దొరకకుండా ఉండేలా మళ్లీ 32 ఇతర షెల్ కంపెనీలకు వివిధ మార్గాలుగా నగదు పంపిణీ చేసినట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. అయితే, మనీ ల్యాండరింగ్ కేసులో గతంలో అనిల్ చోకరా రెండుసార్లు అరెస్టు అయిన విషయం తెలిసిందే.

# జనవరి 10 వరకు తుంగభద్ర నీరు

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర జలాశయంనుంచి పంట కాలువలకు జనవరి 10వ తేదీ వరకు నీరు వదిలేలా ఐసీసీ సమావేశంలో నిర్ణయించారు. పంట కోతలు పూర్తయ్యే వరకు వదలాలని తీర్మానించారు. శనివారం బెంగళూరులోని నీటిపారుదల శాఖ భవనంలో జలవనరుల శాఖ, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఐసీసీ కమిటీ చైర్మన్ మంత్రి శివరాజ్ తంగడిగే అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.



తుంగభద్ర బోర్డులోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంజనీర్లు, బోర్డు చైర్మన్‌తోపాటు బళ్లారి, సిరుగుప్ప, కంప్లి, కొప్పళ, విజయనగర, రాయచూరు ఎమ్మెల్యేలు, మంత్రులు నాగేంద్ర, గణేష్, బోసురాజు, రాఘవేంద్ర హిత్నాల్, రైతు సంఘం నాయకులు హాజరయ్యారు. తుంగభద్ర జలాశయంలో శుక్రవారానికి 75.989 టీఎంసీల నీరు నిల్వ ఉందనీ, ప్రసుత్తం డ్యాం ఆయకట్టులో పంటను కాపాడేందుకు నీటిని వినియోగించేలా తీర్మానించారు. జనవరి నాటికి డ్యాం పరిధిలో ఉండే అన్ని కాలువలకు నీరు వదలాలని నిర్ణయించారు. ఇందులో ఇప్పటివరకూ ఆంధ్ర కోటా కింద దిగువ, ఎగువ కాలువలకు వదిలిన నీరు.. ఇంకా ఇవ్వాల్సిన దానికి సంబంధించి లెక్కలు వేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకుడు.. రబీ పంటలకు నీరు వదలాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. జనవరి 10 వరకూ అన్ని కాలువలకు నీరు వదులుతామన్నారు.తరువాత తాగునీటి కోసం నిల్వ చేస్తామన్నారు. క్రస్ట్ గేట్లు అమర్చే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. డ్యాం భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులు, రైతు సంఘం నాయకులు పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. డ్యాంలో నీరు అలాగే ఉంచితే క్రస్ట్ గేట్లు ఆమర్చడం సాధ్యం కాదన్నారు. ఈసారి క్రస్ట్ గేట్లు ఆమర్చకపోతే వచ్చేఏడాది జలాశయానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున జనవరి నాటికి నీరు వదిలేసి, క్రస్ట్ గేట్లు అమర్చుతామని తేల్చిచెప్పారు.

# ఏపీలో తప్పిన మరో ప్రైవేట్ బస్సు ప్రమాదం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదానికి బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామ సమీపంలో అర్ధరాత్రి రోడ్డుపై నిలబడ్డ లారీని ఢీ కొట్టింది. ఈ సమయంలో పదుల సంఖ్యలో ప్రయాణికులు బస్సులో ఉన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు .అయితే ప్రమాదం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సును. లారీని అక్కడి నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ముందు ఆగి ఉన్న లారీని బస్సు డ్రైవర్ గమనించకపోవడం, లారీని రహదారిపై నిలిచి ఉంచడంతో లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది సజీవల విషయం తెలిసిందే. ఈ ఘటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.

# ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

**విశాఖపట్నం, నవంబరు 15:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశామని వివరించారు. (శనివారం) సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం– ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, ఏపీ ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు మంత్రి నారా లోకేష్.డేటా సెంటర్ ఇప్పుడు సాకారమైందని చెప్పుకొచ్చారు. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించి విద్యుత్ తయారు చేయటం ఓ సవాల్ అని ఉద్ఘాటించారు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని తెలిపారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం ఎక్కువ అవుతోందని పేర్కొన్నారు. ఆ వ్యయం పెరుగకుండా ఆధునిక టెక్నాలజీలపై సీఎం చంద్రబాబు ఆలోచన చేశారని.. ఈ క్రమంలోనే వాటిని నిజం చేస్తున్నారని వివరించారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుందని




నొక్కిచెప్పారు మంత్రి నారా లోకేష్.సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తే దానిని తక్షణమే అమలు చేయాలని ఆదేశిస్తారని పేర్కొన్నారు. అందుకే తామంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకం: జెరెమీ జెర్గెన్స్ ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశమని ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జెర్గెన్స్ తెలిపారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పుకొచ్చారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని వివరించారు. ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఇందుకు అవసరమైన నిపుణులైన మానవ వనరులను తయారు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలం బన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమని జెరెమీ జెర్గెన్స్ పేర్కొన్నారు.విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యం: మంత్రి గొట్టిపాటి రవికుమార్సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదని.. ఇంధన వ్యవస్థల రక్షణ కోసం కూడా అవసరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు తీసుకువస్తుందని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. అందుకే సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం చేసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# వైజాగ్‌కు కొత్త పేరు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు


**విశాఖపట్నం:** పెట్టుబడుల జాతర కొనసాగుతోంది.. సాగర తీర నగరంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు కొనసాగుతోంది. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక సంస్థలు పెట్టుబడులతో తరలివచ్చాయి. గత రెండు రోజులుగా రూ.లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. ఈ సదస్సుకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మలతో పాటుగా పలు దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. మొత్తం రెండు రోజుల్లో రూ.11.92 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 400 అవగాహన ఒప్పందాలు కుదిరాయని ప్రభుత్వం తెలిపింది. ఈ ఒప్పందాల వల్ల మొత్తం 13.32 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది.మరోవైపు సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు వైజాగ్ (%ఎగ్గూ+%)కు సరికొత్త నిర్వచనం చెప్పారు. వి – విజన్ (దార్శనికత), ఐ – ఇన్నోవేషన్ (ఆవిష్కరణ), జడ్ – జీల్ (ఉత్సాహం), ఏ – యాస్పిరేషన్ (ఆశయం), జీ – గ్రోత్ (వృద్ధి) అంటూ వివరించారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) అందరికీ




అర్థమయ్యేలా, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వివరించేలా, అందరి సహకారాన్ని, అభివృద్ధిని కోరుతూ రెండు రోజుల పాటు ఒక సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు దేశం పార్టీ కూడా దీనిపై ట్వీట్ చేసింది. 'చంద్రబాబు గారు, లోకేష్ గారు కలిసి వైజాగ్ నగరానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుతో అది మరింత స్పష్టమైంది. ఈ మధ్యనే వైజాగ్ అంటే గూగుల్ అని చెప్పుకున్న జనం ఇప్పుడు వైజాగ్ అంటే "ఒక విజన్ తో వినూత్నంగా, ఉత్సాహంగా అందరి ఆకాంక్షలను నెరవేర్చేలా అభివృద్ధి చేయబడుతున్న నగరం" అని చెప్పుకుంటున్నారు' అంటూ ట్వీట్ చేశారు.విశాఖ పట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలకు గిరిజన సంప్రదాయాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సదస్సు విశాఖ నగరాన్ని సందడిగా మార్చింది. సదస్సు ప్రాంగణంలో అందరిలోనూ ఉత్సాహం కనిపించింది. వివిధ దేశాలు, సంస్థల నుంచి వచ్చిన ప్రముఖులు సదస్సు బోర్డుల వద్ద ఫోటోలు దిగుతూ ఆనందించారు. ఏపీ పెవిలియన్‌లోకి అడుగుపెట్టగానే, అది ఒక ఎలక్ట్రానిక్ ప్రపంచంలోకి ప్రవేశించినట్లు అనిపించింది. ఈ సదస్సులో పాల్గొన్న వారందరూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ సదస్సు శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ సదస్సుతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని అంచనా వేస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్లు

**అమరావతి, నవంబరు 15 :** ప్రభుత్వ ఉద్యోగాలలో ట్రాన్స్‌జెండర్ల రిజర్వేషన్లకు సంబంధించి.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరు నెలల్లోగా ట్రాన్స్‌జెండర్లకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకా లలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశిస్తూ కీలక తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మెగా డీఎస్సీ చేపట్టిన సంగతి తెలిసిందే. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యా య ఉద్యోగాలను భర్తీ చేశారు. అయితే మెగా డీఎస్సీలో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పించలేదంటూ.. ఏలూరు జిల్లాకు చెంది న రేఖ హైకోర్టులో పిటిషన్ వేశారు. డీఎస్సీలో ట్రాన్స్‌జెండర్ వర్గానికి పోస్టులు నోటిఫై చేయలేదని.. దీంతో అధికారులు తనను ఉద్యోగానికి ఎంపిక చేయలేదంటూ రేఖ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పోస్టులు కేటాయించకపోవడమేది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ నేపథ్య ంలో ఈ పిటిషన్ మీద విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు వింది. అనంతరం ఆరు నెలల్లోగా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల కోటా అమలు చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అలాగే పిటిషనర్‌ను స్కూల్ అసిస్టెంట్‌గా నియమించే విషయాన్ని కూడా పరిగణించాలని




స్పష్టం చేసింది. జస్టిస్ న్యాపతి విజయ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో వివక్ష ఎదుర్కొంటున్నారని. వారిని తిరిగి జనజీవనంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటుగా అన్ని రంగాల్లో వారికి అవకాశం కల్పించడానికి ఒక సమగ్రమైన విధానం అవసరమన్నారు. కేంద్రం తెచ్చిన ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ చట్టం–2019 అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు.. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. 2019లో సుప్రీంకోర్టు ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం తెచ్చింది. ఈచట్టం ప్రకారం కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంకా ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లను అమలు చేయలేదు. ఈ నేపథ్యంలోనే ఆరు నెలల్లోగా ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.ఉద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించడంతో పాటుగా ట్రాన్స్‌జెండర్లను జనజీవనంలోకి తీసుకువచ్చేందుకు రిజర్వేషన్లు అవసరమని హైకోర్టు పేర్కొంది. మరోవైపు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెనికి చెందిన ట్రాన్స్‌జెండర్( ఉమెన్) రేఖ.. మెగా డిఎస్‌సిలో 671వ ర్యాంక్ సాధించారు. అయితే ట్రాన్స్‌జెండర్ కోటా లేకపోవడం వలన ఆమెను స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో రేఖ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

# జగన్ హయాంలో పారిశ్రామిక వేత్తలను తరిమేశారు

**విశాఖపట్నం, నవంబరు 15:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏపీకి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. కానీ జగన్ అండ్ టీమ్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.(శనివారం)విశాఖపట్నం వేదికగా మీడియాతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడారు.పెట్టుబడులపై తమ ప్రభుత్వాన్ని విమర్శించడమే జగన్ అండ్ కో పనిగా పెట్టుకున్నారని ఫైర్ అయ్యారు.మొదట గా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తే దాన్ని దాటిపోతున్నాయని వివరించారు. జగన్ ఐదేళ్ల పెట్టుబడులను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలను తరిమేశారని మండిపడ్డారు. చంద్రబాబుకు సీఎం పదవి ముఖ్యం కాదని.. రాష్ట్ర భవిష్యత్తు



మాత్రమే ముఖ్యమని ఉద్ఘాటించారు.కూడా మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ఆలోచనతో మరింతమంది పెట్టుబడుదారులు ముందుకు వస్తున్నారని నొక్కిచెప్పారు.రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని వివరించారు. విశాఖపట్నం పెట్టుబడుల సదస్సును సోషల్ మీడియాలో యువత కూడా స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే పెట్టుబడులకు మద్దతుగా భారీస్థాయిలో యువత పోస్టులు పెడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా వైసీపీ అండ్ కోకు జ్ఞానోదయం కలగాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి పెట్టుబడులు ఏపీకి మరిన్ని రావాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆకాంక్షించారు.

# కేసులు తేలేదాకా ఆస్తులు విడుదల చేయవద్దు

హైదరాబాద్: వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ స్తంభింపజేసిన ఆయన ఆస్తులను విడుదల చేయరాదంటూ సీబీఐ శుక్రవారం హైకోర్టుకు నివేదించింది. జగతి పబ్లికేషన్స్, ఇందిర టెలివిజన్ కరెంట్ ఖాతాల నిర్వహణ నిమిత్తం హామీగా సమర్పించిన అస్తులను సీబీఐ కోర్టులో కేసులు తేలేదాకా విడుదల చేయరాదని కోరింది. కరెంట్ ఖాతాల నిర్వహణలో భాగంగా 2012లో ఇదే కోర్టు ఆదేశాలతో..హామీగా సమర్పించిన మూడు స్థిరాస్తులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్, జనని ఇన్‌ఫ్రా, ఇందిర టెలివిజన్లు పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జే శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ జగన్ కేసు దర్యాప్తు




సందర్భంగా జగతికి చెందిన సుమారు రూ.46.82 లక్షలున్న కరెంట్ ఖాతాలను స్తంభింపజేశామని తెలిపారు. అయితే మీడియా నిర్వహణ, ఉద్యోగులను పరిగణనలోకి తీసుకుని షరతులతో హైకోర్టు అనుమతించిందని తెలిపారు. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా పడింది.

# 2024లో ఓడించారట, 2027లో లేకుండా చేస్తారట, ఇదొక కొత్త కథ



**బిహార్ :** బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది: అఖిలేశ్లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. "లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు.వారికి బాగా తెలుసు!"ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. బీజేపీ ఒక మోసం!అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్?ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.

# ఇది ఇండియా కూటమికి ఓ పాఠం




**తమిళనాడు :** యావత్ దేశం ఆసక్తికనబరిచిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకూటమి ప్రభంజనం సృష్టించింది. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేయేకూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. ఇక అధికారంలోకి రావాలనుకున్న ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గత ఎన్నికల్లో సాధించిన సీట్లలో సంగం కూడా దక్కించుకోలేక చితికిలపడింది. కేవలం 34 స్థానాలతో సరిపెట్టుకుంది.ఈ నేపథ్యంలో బీహార్‌లో ఇండియా కూటమి ఓటమిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీహార్ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం అని పేర్కొన్నారు. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం కోసం తీవ్రంగా కృషి చేసిన ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా అభినందనలు తెలిపారు. 'ఎన్నికల ఫలితాలు సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక, సైద్ధాంతిక సంకీర్ణాలు, రాజకీయ సందేశంపై ఆధారపడి ఉంటాయి. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులు ఉన్నారు. సవాళ్లను పరిష్కరించేందుకు వ్యూహాత్మకంగా ప్రణాళిక వేయగల సామర్థ్యం కలిగిన నాయకులు ఉన్నారు. ఈ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం లాంటివి. దీంతో ఎంతో నేర్చుకోవాలి' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘంపై కూడా స్టాలిన్ విమర్శలు చేశారు. ఈ ఫలితంలో ఈసీపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని వ్యాఖ్యానించారు. ఈసీ ప్రతిష్ట దిగజారిపోయిందన్నారు.

# కేంద్ర మాజీ మంత్రిని సస్పెండ్ చేసిన బీజేపీ




**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కావడంతో పార్టీ అసమ్మతి నేతలపై రాష్ట్ర బీజేపీ కొరడా ఝులిపించింది. పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున ఈ చర్య తీసుకుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా, కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శిగా ఆర్కే సింగ్ పనిచేశారు.ఆర్కే సింగ్ ఎన్నికల సమయంలో పలువురు ఎన్డీయే నేతల అవినీతి, ఫ్యాక్షనిజంపైన ఆరోపణలు చేయడంతో పాటు శాంతిభద్రతల నిర్వహణపై ఎన్నికల కమిషన్‌ను బహిరంగంగానే తప్పుపట్టారు. మొకామాలో జరిగిన హింసాకాండపై ప్రభుత్వ యంత్రాంగం, ఎన్నికల కమిషన్‌పై విమర్శలు గుప్పించారు. డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరి, అనంత్ సింగ్ సహా నేరచరిత్ర ఉన్న నేతలను ఓడించాలన్నారు.ఆర్కే సింగ్‌తో పాటు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన అభియోగంపై ఎమ్మెల్సీ అశోక్ కుమార్ అగర్వాల్, ఆయన భార్య, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌ను సైతం బిహార్ బీజేపీ సస్పెండ్ చేసింది. అశోక్ అగర్వాల్ తన కుమారుడు సౌరవ్ అగర్వాల్‌ను కతిహార్ నుంచి వీఐపీ అభ్యర్థిగా నిలబెట్టారు.

# నౌగామ్ పేలుడు ప్రమాదవశాత్తు జరిగింది - దీనిపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ



**జమ్ముకశ్మీర్:** జమ్ముకశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రి త్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు. "హరియాణాలోని టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తు చేస్తున్న సమయ ంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్ 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరం."- ప్రశాంత్ లోఖండే, కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీఉగ్రదాడి కాదు!ఇంతకు ముందు జమ్మూకశ్మీర్ పోలీస్ చీఫ్ నళిన్ ప్రభాత్ మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం."పేలుడు ధాటికి ఒక ఎస్ఐఏ (రాష్ట్ర దర్యాప్తు సంస్థకు చెందిన అధికారి), ఎఫ్ఎస్ఎల్ బృందంలోని ముగ్గురు, ఇద్దరు క్రైమ్ ఫోటోగ్రాఫర్?లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఆ బృందంతో సంబంధమున్న ఒక టైలర్? మరణించారు. మరో 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, పక్కనే ఉన్న ముగ్గురు పౌరులు గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారికి అక్కడే చికిత్స అందిస్తున్నారు. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు పోలీసులు సంఘీభావం తెలుపుతున్నారు" అని డీజీపీ నళిన్ ప్రభాత్ తెలిపారు.మేమే పేల్చాం! మరోవైపు ఈ పేలుడుకు పాల్పడింది తామేనని జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్- యాంటీ ఫాసిస్టు ఫోర్స్ (పీఏఎఫ్ఎఫ్) ప్రకటించింది. అయితే ఈ ప్రకటనను డీజీపీ ఖండించారు. ఇది నౌగామ్? పేలుడు కేవలం ప్రమాదవశాత్తూ జరిగిందని స్పష్టం చేశారు.భారీ ఉగ్రకుట్ర భగ్నంఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్ముకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్ఏ టెస్ట్‌లో ఉమర్ ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# డాక్టర్ డ్రెస్‌లో సూసైడ్ బాంబర్ ఉమర్



**ఢిల్లీ:** పేలుడు కు పాల్పడిన డాక్టర్ ఉమర్ మహమ్మద్ ఫోటో ఒకటి ప్రస్తుతం బయటకు వచ్చింది. వైద్యుడి డ్రెస్సు లో ఉన్న ఫొటో వైరల్ అవుతోంది. అందులో తెల్లకోటు వేసుకొని, మెడలో స్టెతస్‌కోప్‌తో ప్రాణాలను కాపాడే వ్యక్తిగా ఉమర్ కనిపించాడు.పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ నబీ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 10వ తేదీన సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఢిల్లీలో పేలుడుకు పాల్పడిన విషయం తెలిసిందే. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్‌దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌ను పోలీసులు బయటపెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టైన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌తో డాక్టర్ ఉమర్‌కు లింకు ఉన్నట్లు తేల్చారు. అదీల్, షకీల్‌ను అరెస్టు చేశారు. ఆ ఇద్దర్నీ అరెస్టు చేసినట్లు తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి తప్పించుకున్నాడు. దొరికిపోతానన్న భయంతో తెలుపురంగు హుందాయ్ ఐ20 కారులో ఢిల్లీకి వచ్చిన ఉమర్.. అక్కడ తన వాహనాన్ని తానే పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డట్లు అనుమానిస్తున్నారు.

# బీజేపీ కంటే 15లక్షల ఓట్లు ఎక్కువ వచ్చినా సీట్ల రేసులో వెనుకంజ




**బిహార్ :**అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది.ఓట్ల వాటా చెక్కు చెదరకున్నా - సీట్లు డౌన్‌విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ట స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతక ంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఎక్కువ ఓట్లుఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధి కంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీ చేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42స్థానాలో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది.

# బీబీసీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా



**న్యూయార్క్ :** తన ప్రసంగాన్ని ఎడిట్ చేసి తప్పుగా ప్రసారం చేసిన బీబీసీ వార్తాసంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. పనోరమా సిరీస్ డాక్యుమెంటరీ కోసం ట్రంప్ ప్రసంగాన్ని బీబీసీ వాడుకున్నది. కానీ ఆ ప్రోగ్రామ్‌లో ప్రజల్ని రెచ్చగొట్టే రీతిలో ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేశారు. ఈ అంశంలో బీబీసీ సంస్థ ఇప్పటికే క్షమాపణలు చెప్పింది. ఆ కంపెనీలో పనిచేస్తున్న ఇద్దరు ఉన్నద ఉద్యోగులు కూడా రాజీనామా చేశారు. కానీ ట్రంప్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఆ వార్తా సంస్థపై లీగల్ చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. నష్టపరిహారాన్ని కూడా వసూల్ చేయనున్నట్లు చెప్పారు.కొన్ని రోజుల క్రితం ట్రంప్‌కు సారీ చెప్పిన బీబీసీ సంస్థ.. ఆయనకు నష్ట పరిహారాన్ని ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే శుక్రవారం ఎయిర్ ఫోర్స్ వన్‌లో రిపోర్టర్లతో మాట్లాడిన ట్రంప్.. వచ్చే వారం బీబీసీపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆ సంస్థపై కనీసం బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల పరిహారాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. 2021, జనవరి 6వ తేదీన చేసిన ప్రసంగాన్ని బీబీసీ తప్పుగా ఎడిట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.క్యాపిటల్ హిల్ హింసకు ప్రేరేపించినట్లు ఆ ప్రసంగంలో ఉన్నది. ఈ ఘటనతో లింకున్న బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవ్, న్యూస్ హెడ్ డెబోరా టర్నెస్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు టీవీకే అధినేత విజయ్ లేఖ




ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్? (సీఈసీ)కి లేఖ రాశారు. తమిళనాడులో ఎన్నికల సన్నాహాలకు సంబంధించిన అన్ని సమావేశాలు, కార్యక్రమాలకు తమ పార్టీని ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు.'ఎన్నికల ప్రక్రియలో అత్యున్నత ప్రమాణాలు, పారదర్శకత నెలకొల్పేందుకు, తమిళనాడులో తదుపరి ఎన్నికలకు సంబంధించిన అన్ని సమావేశాలు, సంప్రదింపులు, సమన్వయ కార్యక్రమాలకు టీవీకే పార్టీకి ముందస్తుంగా నోటీసు ఇచ్చి, ఆహ్వానించాలని అత్యంత వినయపూర్వకంగా కోరుతున్నాం. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియ కోసం ఎలక్షన్ కమిషన్? చేసే ప్రయత్నాలకు మా పార్టీ పూర్తి సహకారం అందించడానికి సిద్ధంగా ఉంది'"తమిళనాడులో రాబోయే ఎన్నికలకు సంబంధించి, రాజకీయ పార్టీలతో నిర్వహించే అన్ని సంప్రదింపులు, చర్చల్లో టీవీకేను భాగస్వామిని చేయాలి. ఇందు కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం, రాష్ట్ర ఎన్నికల కమిషన్?, తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని విజయ్ ఆ లేఖలో పేర్కొన్నారు.ఇంతకు ముందు మహాబలిపురంలో నిర్వహించిన టీవీకే పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ మీటింగ్?లో విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుందని తెలిపారు. ఆ పోరులో టీవీకే 100 శాతం విజయం సాధిస్తుందని విజయ్? ధీమా వ్యక్తం చేశారు. అలాగే 'కరూర్? తొక్కిసలాట'పై ఏక సభ్య కమిషన్‌ను నియమించడానికి ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. తొక్కిసలాట జరిగిన తర్వాత తమ పార్టీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, కానీ అవన్నీ తాత్కాలికమేనన్నారు. ప్రజల రూపంలో దేవుడు, ప్రకృతి తమతో ఉన్నాయని, ఇంకెవరూ తమని ఆపలేరని వ్యాఖ్యానించారు. ఈ తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై తొలుత సిట్ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనితో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రధాన కార్యాలయానికి వెళ్లి, తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.

# జడేజా జోరుతో సఫారీలు డీలా.. తొలి టెస్టులో గెలుపు వాకిట భారత్



ఈడెన్ గార్డెన్స్‌లో జతొలి టెస్టులో భారత్ పట్టుబిగించింది. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(4–29) స్పిన్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లు తోకముడవగా మ్యాచ్ టీమిండియా గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యమే వచ్చినా.. స్పిన్ ద్వయం కుల్దీప్, జడ్డూలు తిప్పేయడంతో రెండో ఇన్నిగ్స్‌లోనూ పర్యాటక జట్టు ఆలౌట్ ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేయగా కెప్టెన్ తెంబ బవుమా(29 నాటౌట్) పోరాడుతున్నాడు. రెండోరోజు మ్యాచ్‌ను శాసించిన భారత్ మూడో రోజే జయభేరి మోగించడం ఖాయం.సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు గెలుపు వాకిట నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో.. బౌలర్ల జోరుతో టీమిండియా పట్టుబిగించింది. ఓవర్ నైట్ స్కోర్ 37/1తో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌ను.. లెగ్ స్పిన్నర్ హర్మాన్(4–30) దెబ్బకొట్టాడు. అతడి విజృంభణతో ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరగా.. దక్షిణాఫ్రికాకు 30 పరుగుల ఆధిక్యం లభించింది. దాంతో.. రెండో ఇన్నింగ్స్‌లో గొప్పగా ఆడి మ్యాచ్‌లో నిలవాలనుకున్న సఫారీలకు రవీంద్ర జడేజా(4–29) దిమ్మదిరిగే షాకిచ్చాడు. అతడికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్(2–12) కూడా తోడవ్వగా పర్యాటక జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి.మార్కో యాన్సెన్ జతగా తెంబా బవుమా(29 నాటౌట్) కాసేపు ప్రతిఘటించారు. కానీ, కుల్దీప్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించిన యాన్సెన్ స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో.. ఏడో వికెట్ కోల్పోయిన సఫారీ టీమ్ ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. వెలుతురు లేమి కారణంగా మరో పది ఓవర్లకు ముందు ఆటను నిలిపివేశారు.తొలి వికెట్‌కు 57 రన్స్‌టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్ల పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాంసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహరాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

# వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మను వెనక్కి నెట్టి



భారత్–దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న కోల్‌కతాలో టెస్ట్‌లో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఓ మైల్‌స్టోన్ చేరుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్స్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్ 24 బంతుల్లో 27 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఇందులో పంత్ రెండు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. దాంతో టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు. పంత్ 83 టెస్ట్ ఇన్నింగ్స్‌లో 92 సిక్సర్లు బాదాడు. మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 180 ఇన్నింగ్స్‌లలో 91 సిక్సర్లు కొట్టాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 116 ఇన్నింగ్స్‌లలో 88 సిక్సర్లు బాది మూడో స్థానంలో ఉన్నాడు. అలాగే, 130 ఇన్నింగ్స్‌లో 80, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ144 ఇన్నింగ్స్‌లో 78 సిక్సర్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.ఇదిలా ఉండగా.. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 189 పరుగులు చేసి దక్షిణాఫ్రికా కంటే 30 పరుగుల స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సమయంలో గాయం కావడంతో రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. భారత తొలి ఇన్నింగ్స్ తొమ్మిది వికెట్ల వద్ద ముగిసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేసింది. భారత్ తరఫున కెఎల్ రాహుల్ 39 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, వాషింగ్టన్ సుందర్ 29 పరుగులు చేశాడు. రాహుల్, వాషింగ్టన్ రెండో వికెట్‌కు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. రిషబ్ పంత్ (27), రవీంద్ర జడేజా (27), అక్షర్ పటేల్ (14), ధ్రువ్ జురెల్ (14), యశస్వి జైస్వాల్ (12), కుల్దీప్ యాదవ్ (1), మహ్మద్ సిరాజ్ (1) పరుగులు చేయగా.. బుమ్రా ఒక పరుగు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్ సైమన్ హార్మర్ నాలుగు వికెట్లు, మార్కో జాన్సెన్ మూడు వికెట్లు దక్కగా.. కేశవ్ మహారాజ్, కార్బిన్ బాష్ తలా ఒక్కో వికెట్ తీశారు.

# శతక్కొట్టిన వైభవ్ భారత్ ఘన విజయం




ఐపీఎల్‌లో అరంగేట్రం చేసి విధ్వంసక ఇన్నింగ్స్‌లతో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ తర్వాత కూడా తన దూకుడును కొనసాగిస్తున్నాడు. తాజాగా వైభవ్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టీ20టోర్నీలో యూఏఈపై చెలరేగాడు. అతడు ప్రత్యర్థి బౌలర్లను ఊచకొత కోశాడు. కేవలం 42 బంతుల్లోనే 144 పరుగులు చేశాడంటే ఎంతంటి విధ్వంసం సృష్టించాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్ తో భారత్–ఎ ఏకంగా 148 పరుగుల తేడాతో గెలిచి.. టోర్నీని ఘనంగా ఆరంభించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్–ఎ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి.. 297 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (10) త్వరగా ఔటైనప్పటికీ.. రెండో వికెట్‌కు నమన్ ధీర్ (34)తో వైభవ్ 57 బంతుల్లోనే 163 పరుగులు జోడించాడు. 17 బంతుల్లోనే అర్ధశతకం సాధించిన అతను.. 32 బంతులకే సెంచరీ పూర్తి చేశాడు. ఇక యూఏఈ మ్యాచ్ లో వైభవ్ ప్రదర్శన చూస్తే టీ20ల్లో తొలి డబుల్ సెంచరీ కూడా నమోదవుతుందేమో అని అంతా భావించారు.కానీ 13వ ఓవర్లో అతను 144 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద పెవిలియన్ చేరాడు. తర్వాతి ఓవర్లోనే స్కోరు 200 దాటింది. వైభవ్ ఔటయ్యాక జితేశ్ శర్మ((83బీ 32 బంతులు) చెలరేగి ఆడి స్కోరును 300కు చేరువ చేశాడు. యూఏఈ బౌలర్లలో ఫరాజుద్దీన్, జవాదుల్లా 4 ఓవర్లలో 64 పరుగుల చొప్పున సమర్పించుకున్నారు. అనంతరం భారత్ బౌలర్లు గుర్జన్‌ప్రీత్ (3/18), హర్ష్ దూబే (2/12)ల ధాటికి యూఏఈ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులే చేయగలిగింది. యూఏఈ జట్టు) తరఫున షోయబ్ ఖాన్ (63) టాప్ స్కోరర్. సెంచరీ వీరుడు వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఆదివారం నాటి తదుపరి మ్యాచ్‌లో భారత్–పాకిస్తాన్‌తో అమీతుమీ తేల్చుకుంటుంది.

# సన్‌రైజర్స్, లఖ్నవూ మధ్య కీలక ప్లేయర్ ట్రేడ్




త్వరలో ఐపీఎల్ మినీ వేలం జరగనున్న నేపథ్యంలో ఫ్రాంఛైజీలు తమ జట్ల కూర్పుల్లో కీలక మార్పులకు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే పలు ఆటగాళ్లను ఇచ్చి పుచ్చుకునేందుకు, వదులుకునేందుకు కొన్ని ఫ్రాంఛై జీలు రెడీ అయ్యాయన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో వార్త అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. పేసర్ మహ్మద్ షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్).. లఖ్నవూ సూపర్ జెయింట్స్‌కు (ఎల్‌ఎస్‌జీ) ఇచ్చేందుకు రెడీ అయినట్టు తెలుస్తోంది. అయితే, ఇది ప్లేయర్లను ఇచ్చిపుచ్చుకొనే ట్రేడ్ కాదని సమాచారం. షమీ కోసం లఖ్నవూ సూపర్ జెయింట్స్ సుమారు రూ.10 కోట్లు ఇచ్చేందుకు రెడీగా ఉందట. ఐపీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ సరిగ్గా ఇంతే మొత్తానికి చేజిక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే, షమీ ట్రేడ్ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు ఈ వేలంలో తాము రిలీజ్ చేయబోయే ప్లేయర్ల జాబితాను సమర్పించేందుకు నవంబర్ 15ను బీసీసీఐ డెడ్‌లైన్‌గా ప్రకటించింది. ఈలోపు కొన్ని ఫ్రాంఛైజీలు ఆటగాళ్ల ట్రేడ్‌కు సిద్ధమయ్యాయన్న వార్తలు ఇప్పటికే అనేకం వచ్చాయి. ఆర్ఆర్‌కు చెందిన సంజూశాంసన్‌ను సీఎస్‌కే తీసుకుంటుం దన్న వార్త అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించింది. ఈ నేపథ్యంలో షమీ ట్రేడ్ కూడా ఆసక్తికరంగా మారింది. ఇక ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో బెన్ స్టోక్స్ వికెట్‌ను షమీ తీసిన ఫొటో ఎల్‌ఎస్‌జీ సోషల్ మీడియాలో కనిపించడం కూడా జనాల్లో మరింత ఉత్కంఠను కలిగించింది. ఈసారి షమీ ఎల్‌ఎస్‌జీ తరఫున బరిలోకి దిగుతాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. గత సీజన్‌లో ఎస్‌ఆర్‌ఎచ్ తరఫున షమీ 6 వికెట్లు తీశాడు. ప్రస్తుతం బెంగాల్ తరఫున రంజీ ట్రోఫీలో ఆడుతున్నాడు. ఇక అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో షమీ ఒక్క వికెట్ కూడా తీయలేదు. దీంతో, తాను కొంచెం క్లిష్టస్థితిలో ఉన్నానని ఇటీవల షమీ కామెంట్ చేశాడు.

# బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌తో జియో కాలింగ్





ముఖేష్ అంబానీ వేసే ప్లాన్స్ మామూలుగా ఉండదు. ఎందుకంటే తన బిజినెస్‌ను మెరుగుపర్చుకోవడానికి ఏదైనా చేస్తాడు. బిజినెస్ మెన్‌కు ఉన్న లక్షణాలు స్పష్టంగా కనిపిస్తుంది. రిలయన్స్ జియో కనెక్టివిటీని మెరుగుపరచడానికి ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.జియో తమ నెట్‌వర్క్ కవరేజీని విస్తరించడానికి భాగస్వామ్యం చేసుకున్నాయి. దీని ప్రకారం, జియో సిగ్నల్ లేని మారుమూల ప్రాంతాల్లోని వినియోగదారులు ఇప్పుడు నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవచ్చు,జియో కస్టమర్లు బలమైన నెట్‌వర్క్‌ను పొందుతారు. జియో వినియోగదారులు తరచుగా సిగ్నల్ లేని మారుమూల ప్రాంతాలలో కూడా ఇప్పుడు నెట్‌వర్క్ ద్వారా సులభంగా కాల్స్ చేయవచ్చు. ఇంటర్నెట్‌ను కూడా యాక్సెస్ చేయవచ్చు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాల్లో విస్తరించవచ్చు.ఈ ఒప్పందం వల్ల జియో వినియోగదారులు మారుమూల ప్రాంతాల్లో కూడా కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు.టెలికామ్‌టాక్ నివేదిక ప్రకారం.. జియో ఎంపిక చేసిన ప్రీపెయిడ్ రీఛార్జ్‌లతో సేవ అందుబాటులో ఉందని తెలిపింది. ఈ ప్లాన్‌లతో జియో వినియోగదారులు ఎంపిక చేసిన ప్రదేశాలలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవ్వవచ్చు. అదే భౌగోళిక ప్రాంతంలో వాయిస్, డేటా, సేవలను ఉపయోగించవచ్చుఈ ప్లాన్‌లు జియో వినియోగదారులకు ఇంట్రా–సర్కిల్ రోమింగ్ ని అనుమతిస్తాయి. జియో కనెక్టివిటీ తక్కువగా ఉన్న లేదా ఉనికిలో లేని మారుమూల లేదా గ్రామీణ ప్రాంతాలలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవ్వడానికి వీలు కల్పిస్తాయి. ప్రస్తుతం ఈ ప్లాన్‌లు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లోని వినియోగదారుల కోసం ప్రారంభించారు.ఇదిలా ఉండగా, రిలయన్స్ జియో వినియోగదారుల కోసం రెండు ప్లాన్‌లను ప్రారంభించింది. రూ. 196,రూ. 396, రెండూ 28 రోజుల చెల్లుబాటుతో ఉంది.జియో 196 ప్లాన్ 2 హై–స్పీడ్ డేటా, 1,000 నిమిషాల వాయిస్ కాలింగ్, 1,000 %ూమీ% లను అందిస్తుంది. జియో 396 ప్లాన్ 10 %+దీ% హై–స్పీడ్ డేటా, 1000 %ూమీ%, 1000 నిమిషాల కాలింగ్ ను అందిస్తుంది.మారుమూల ప్రాంతాల్లో జియో వినియోగదారులు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించడానికి కంపెనీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని ఈ భాగస్వామ్యం స్పష్టంగా చూపిస్తుంది. జియో నెట్‌వర్క్ పరిధి పరిమితంగా ఉన్న ప్రాంతాల్లోని వినియోగదారులకు మెరుగైన, బలమైన నెట్‌వర్క్‌ను అందించడానికి కంపెనీ భాగస్వామ్యం దాని నిబద్ధతను కూడా చూపిస్తుంది.భాగస్వామ్యం: జియో, మధ్య ఇంట్రా–సర్కిల్ రోమింగ్ ఒప్పందం కుదిరింది.ఎలా పనిచేస్తుంది: జియో సిగ్నల్ సరిగా లేని చోట్ల లేదా అసలు లేని మారుమూల ప్రాంతాల్లో, జియో వినియోగదారులు స్వయం చాలకంగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవుతారు.ప్రయోజనం: ఈ భాగస్వామ్యం వల్ల జియో వినియోగదారులు గ్రామీణర, మారుమూల ప్రాంతాలలో కూడా నిరంతరాయంగా కాల్స్ , డేటా సేవలను పొందగలుగుతారు.భవిష్యత్తు: ఈ ఒప్పందం వల్ల జియో వినియోగదారులకు కవరేజ్ సమస్యలు తగ్గుతాయి.

# మీరూ స్టార్టప్ పెడుతున్నారా ఐతే ఈ రూ.100 కోట్ల ఫండింగ్ మీ కోసమే



భారత స్టార్టప్ ప్రపంచంలో ప్రారంభ దశ కంపెనీలకు మరింత ఆర్థిక బలం అందించేందుకు హైదరాబాద్ ఏంజెల్స్ నెట్‌వర్క్ కీలక ముందడుగు వేసింది. సంస్థ 'హైదరాబాద్ ఏంజెల్స్ ఫండ్ పేరుతో కేటగరీను ప్రకటించింది. మొత్తం రూ.100 కోట్ల లక్ష్యంతో ఈ ఫండ్‌ను రూపొందించారు. ఇందులో రూ.50 కోట్ల గ్రీన్‌షూ ఆప్షన్ కూడా భాగమైంది. ఫండ్ ప్రారంభ దశలోనే లక్ష్యానికి 62 శాతం కమిట్‌మెంట్లు సొంతం చేసుకుంది. తొలి సంస్థాగత పెట్టుబడి కోసం జరుగుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ దశ స్టార్టప్‌లకు బలమైన పెట్టుబడి వనరును అందించడమే ఈ ఫండ్ ప్రధాన ఉద్దేశం. ప్రతి స్టార్టప్‌లో సాధారణంగా రూ. 2 నుంచి 4 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఫాలో–ఆన్ రౌండ్ల కోసం ప్రత్యేక రిజర్వ్ కూడా ఉంచారు. పెట్టుబడులతో పాటు ఫౌండర్లకు మెంటార్‌షిప్ అందించడం ఈ ఫండ్ ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రీ–సిరీస్ నుంచి సిరీస్ %దీ% దశలో ఉన్న కంపెనీలను లక్ష్యంగా చేసుకుని, వెంచర్ క్యాపిటల్ సంస్థలతో కలిసి కో–ఇన్వెస్ట్మెంట్లు చేస్తుంది. ఫండ్ మేనేజింగ్ పార్ట్‌నర్లుగా రత్నాకర్ సమవేదం, కళ్యాణ్ శివలెంక వ్యవహరిస్తున్నారు. మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రదీప్ ధోబాలే చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఫండ్ ప్రస్తుత పోర్ట్‌ఫోలియోలో గ్లింక్, పాఠశాల, ఫ్రీడ్, ఎడ్యూటర్, ఫ్లెక్స్‌మో వంటి స్టార్టప్‌లు ఉన్నాయి. పెట్టుబడికి ముందు ప్రతి స్టార్టప్‌ను మార్కెట్ స్కేలబిలిటీ, ఫౌండర్ అనుభవం, ఇన్నోవేషన్, కస్టమర్ యాక్సెస్, ఎకోసిస్టం బలం, దీర్ఘకాల విలువ సృష్టించే సామర్థ్యంపై విశ్లేషిస్తారు. ఈ స్కోరింగ్ ఆధారంగానే పెట్టుబడి నిర్ణయం తీసుకుంటారు.భారత స్టార్టప్ రంగంలో పెట్టుబడులు ఈ ఏడాది భారీగా పెరిగాయి. 2025 మొదటి తొమ్మిది నెలల్లోనే %వి%9 బిలియన్ ఫండ్లు ప్రకటించబడ్డాయి. ఇది 2024 ఏడాది మొత్తం 8.7 బిలియన్‌ను మించి ఉంది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో ఒక్కసారిగా 2.5 బిలియన్ పెట్టుబడి 25 ఇన్వెస్టర్ల ద్వారా లభించింది. వీటిలో 17 ఫండ్లు ప్రత్యేకంగా ప్రారంభ దశ స్టార్టప్‌లపై దృష్టిపెట్టాయి.

# ఎగుమతి ఆదాయాలు 15 నెలల్లో తెచ్చుకోవచ్చు




ఎగుమతిదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) భారీ ఊరట కల్పించింది. ఎగుమతుల ద్వారా వచ్చిన ఆదాయాలను వారు 15 నెలల్లోగా దేశానికి తెచ్చుకోవచ్చంటూ నిబంధన సడలించి ంది. ఇప్పటి వరకు ఈ గడువు 9 నెలలే ఉండేది. భారతీయ ఎగుమతులపై అమెరికా ఆగస్టు నుంచి సుంకాలు 50 శాతానికి పెంచిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని ఆర్‌బీఐ ఈ సడలింపు ఇచ్చింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ (వస్తుసేవల ఎగుమతులు) నిబంధనలకు సవరణలు చేయడంతో ఆర్‌బీఐ కూడా తన నిబంధనల్లో తగు మార్పులు చేసింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ (వస్తు సేవల ఎగుమతులు) (రెండో సవరణ) నిబంధనలు, 2025 పేరిట ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ రోహిత్.పి.దాస నవంబరు 13వ తేదీతో గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నోటిఫికేషన్ గెజిట్‌లో అధికారికంగా ప్రచురించిన తేదీ నుంచి ఈ కొత్త నిబంధన అమలులోకి వస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. గతంలో కొవిడ్ సమయంలో కూడా 2020 సంవత్సరంలో ఎగుమతిదారులకు ఇలాంటి సడలింపు ఇచ్చారు. ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో బుధవారం నాటి సమావేశంలో కేంద్ర క్యాబినెట్ రూ.45,000 కోట్ల విలువ గల రెండు పథకాలకు ఆమోదముద్ర వేసిన విషయం విదితమే.కేంద్ర బ్యాంక్ ప్రకటనలు సమతూకంగా ఉండాలికేంద్ర బ్యాంక్ చేసే ప్రకటనలు పారదర్శకత, గోప్యత రెండింటి మధ్య సమతూకంగా ఉండాలని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ శిరీష్ చంద్ర ముర్ము సూచించారు. సీసెన్ సెంటర్, ఆర్‌బీఐ ఉమ్మడిగా నిర్వహించిన కేంద్ర బ్యాంక్ అకౌంటింగ్ విధానాల అంతర్జాతీయ సదస్సులో ప్రధానోపన్యాసం చేస్తూ కేంద్ర బ్యాంకుల ప్రధాన బాధ్యత ద్రవ్య విధానం, ఆర్థిక స్థిరత్వం నెలకొల్పడమే అయినప్పటికీ అవి జారీ చేసే ఆదేశాలు విభిన్న అధికార పరిధుల్లో ఉంటాయని ఆయన తెలిపారు. అయితే కేంద్ర బ్యాంకులకు ప్రపంచవ్యాప్తంగా వర్తించే అకౌంటింగ్ ప్రమాణం ఒక్కటీ లేదని, అందువల్ల కేంద్ర బ్యాంకులు అనుసరించే ప్రమాణాల్లో నిర్దిష్ట స్వభావం, లోతు, ప్రాధాన్యత ఉండాలని ముర్ము సూచించారు.

# సూచీలకు భారీ నష్టాలు 350 పాయింట్ల నష్టంలో సెన్సెక్స్




ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో దేశీయ సూచీలు నష్టాల బాట పట్టాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్‌లో వడ్డీ రేట్ల కోతను ప్రకటించడం లేదనే వార్తలు మదుపర్లలో ఆందోళనకు కారణమయ్యాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా సూచీలపై నెగిటివ్ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. గత రెండ్రోజులుగా సూచీలు భారీ లాభాలను ఆర్జించిన నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా సూచీలను వెనక్కి లాగుతోంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 359 పాయింట్ల నష్టంతో 84, 118 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 111 పాయింట్ల నష్టంతో 25, 767 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ముత్తూట్ ఫైనాన్స్, జుబిలెంట్ ఫుడ్, భారత్ డైనమిక్స్, వోడాఫోన్ ఐడియా మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఎంఫసిస్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 143 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 200 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.73గా ఉంది.


# చున్నీ తీయడంపై ట్రోల్స్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ది గర్ల్‌ఫ్రెండ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నవంబర్ 7న విడుదలైన ఈ లవ్ ఎంటర్‌టైనర్ సూపర్ హిట్‌గా నిలిచి రెండు వారాల్లోనే రూ.20 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. రిలేషన్స్‌లో టాక్సిక్ బిహేవియర్ వల్ల అమ్మాయిలు ఎదుర్కొనే భావోద్వేగ, వ్యక్తిగత సమస్యలను నిజజీవితానికి దగ్గరగా చూపించినందుకు మహిళలు ఈ సినిమా కథను తమదిగా భావిస్తూ సోషల్ మీడియాలో విస్తృతంగా స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా చూసిన ఓ యువతి చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. రష్మిక సినిమా చూసిన ఆ అమ్మాయి డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్‌ను ప్రత్యక్షంగా కలసి అభినందిస్తూ, సినిమా ఇచ్చిన ధైర్యంతో తాను తన చున్నీ తొలగించి గర్వంగా తిరుగుతానని చూపించింది. ఈ సంఘటనను చూసి ప్రేక్షకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక రాహుల్ అయితే ఆమెను మెచ్చుకుంటూ హగ్ కూడా ఇచ్చాడు. అయితే ఈ వీడియో బయటకు రాగానే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం ప్రారంభమైంది. ఒక నెటిజన్ మాత్రం ఇది అన్నీ సినిమా ప్రమోషన్ కోసమే ముందస్తుగా ప్లాన్ చేసిన పీఆర్ స్టంట్ అంటూ, ఆ యువతికి డబ్బులు ఇచ్చి హగ్ సీన్ షూట్ చేయించారని ఆరోపిస్తూ ట్రోల్ చేశాడు. దీనిపై దర్శకుడు రాహుల్ రవీంద్రన్ గట్టిగా స్పందించారు. "ఆ అమ్మాయి మీద నెగెటివిటీ రాకూడదనే ఇప్పటివరకు ఏమీ మాట్లాడలేదు. కానీ ఇప్పుడు ఈ నిరాధార ఆరోపణలను ఖండించాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ థియేటర్‌కి వెళ్లే 20 నిమిషాల ముందు మేము ఎక్కడికి వెళ్లాలో కూడా నిర్ణయించలేదు. ఆ వీడియోను పబ్లిక్ చేయాలా వద్దా అనే ఆందోళన కూడా నాకు ఉంది. కొందరు ఆ అమ్మాయిని ట్రోల్ చేస్తారని భయపడ్డాను. ఇప్పుడు నిజంగానే ఆమె పట్ల నాకు ఆందోళనగా ఉంది. ఆమె ధైర్యంగా నిలబడాలని కోరుకుంటున్నాను. అలాగే మహిళలపై సమాజం చూపించే పక్షపాత ధోరణిపై రాహుల్ కొరడా ఝుళిపించారు. హీరోలు యాక్షన్ సీన్స్‌లో చొక్కా చించుకుంటే ఎవరూ ప్రశ్నించడం లేదు. కానీ ఒక అమ్మాయి యాదృచ్ఛికంగా చున్నీ తీసేసిందంటే మాత్రం సంస్కృతి ప్రమాదంలో పడిపోయింది అంటున్నారు. సంస్కృతిని కాపాడుకోవాల్సిందల్లా మహిళల భుజాలపైనే ఎందుకు మోపారు?, "ది గర్ల్‌ఫ్రెండ్ లాంటి సినిమాలు అవసరమా అని కొందరు అడిగితే%ॐ% ఈ చిత్రానికి వస్తున్న స్పందన, అమ్మాయిల నిజజీవిత అనుభవాలు స్వయంగా సమాధానం చెబుతున్నాయి" అని రాహుల్ స్పష్టం చేశారు.

## పోలీసులకే సవాల్ విసిరిన 'ఐబొమ్మ' నిర్వాహకుడు అరెస్ట్

ప్రముఖ ఆన్‌లైన్ సినిమా పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కీలక నిర్వాహకుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సినీ పరిశ్రమకు భారీగా నష్టాన్ని కలిగించడమే కాకుండా.. పోలీసులకు బహిరంగంగా సవాలు విసిరిన రవి ఇమ్మాడి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రవి విదేశాల నుంచి హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకోగా పక్కా సమాచారంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్ కోసం పోలీసులు గత ఆరు నెలలుగా నిందితుడి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం అతడిని కూకట్‌పల్లి స్టేషన్‌కి పోలీసులు తరలించారు. ఐబొమ్మ వెబ్‌సైట్ వల్ల సినీ పరిశ్రమకు దాదాపు రూ.3,000 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని అంచనా. ఓటీటీల్లో విడుదలైన కొత్త సినిమాలను, అలాగే థియేటర్లలో విడుదలైన హెచ్‌డీ ప్రింట్లను సైతం ఈ వెబ్‌సైట్ అక్రమంగా పైరసీ చేసి ఉచితంగా అందిస్తూ వచ్చింది. దీంతో ఈ విషయంపై సినీ పెద్దలు పోలీసులకు దృష్టికి తీసుకువెళ్లగా.. ఇటీవలే మూవీరూల్జ్ నిర్వహాకులను అరెస్ట్ చేశారు. అయితే ఐబోమ్మని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు ప్రకటన విడుదల చేయగా..పోలీసులను ప్రకటనను సవాలు చేస్తూ.. ఐబొమ్మ నిర్వాహకుడు రవి బహిరంగంగా బెదిరింపులకు దిగాడు. తన వెబ్‌సైట్‌పై దృష్టి పెడితే




సినీ పరిశ్రమతో పాటు పోలీసు అధికారులు, హీరోల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన సీక్రెట్‌లను బయట పెడతానని హెచ్చరించడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. ఈ బహి రంగ సవాలును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తును ముమ్మ రం చేశారు. తాజాగా అతడు హైదరాబాద్ వస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతడిని ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు.

## ఏం అందం గురూ.. చీరలో అచ్చం మహాలక్ష్మీనే!

అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్యారాజేష్ రెడ్ కలర్ చీరలో , ట్రెడిషనల్ లుక్‌లో అందంగా ముస్తాబై, తన అంద, చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. ఈ బ్యూటీని చూసిన వారందరూ అచ్చం మహాలక్ష్మిలానే ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒదాల చిన్నది ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెడిషనల్ లుక్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన అందాలతో అందరి మతి పొగుడుతుంది. అందాల చిన్నది ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెడిషనల్ లుక్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన అందాలతో అందరి మతి పొగుడుతుంది. ఐశ్వర్యా రాజేష్ తమిళంలో సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత కౌసల్య కృష్ణ మూర్తి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈ అమ్మడు, తర్వాత తెలుగులో చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఐశ్వర్యా రాజేష్ తమిళంలో సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ తెచ్చుకుంది.




తర్వాత కౌసల్య కృష్ణ మూర్తి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈ అమ్మడు, తర్వాత తెలుగులో చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. వరల్డ్ ఫేమస్ లవ్, కబడ్డీ, ఇలా చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ మూవీతో రాని గుర్తింపు ఈ అమ్మడుకు, సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చింది. ఈ ముద్దుగుమ్మ అనిల్ రావుపూడి దర్శకత్వంలో వెంకటేష్ సరసన, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యం పాత్రలో సాధారణ గృహిణిలా నటించి తన నటనతో ప్రతి ఒక్కరి మనసులో ఒదిగిపోయింది. వరల్డ్ ఫేమస్ లవ్, కబడ్డీ, ఇలా చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ మూవీతో రాని గుర్తింపు ఈ అమ్మడుకు, సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చింది. ఈ ముద్దుగుమ్మ అనిల్ రావుపూడి దర్శకత్వంలో వెంకటేష్ సరసన, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యం పాత్రలో సాధారణ గృహిణిలా నటించి తన నటనతో ప్రతి ఒక్కరి మనసులో ఒదిగిపోయింది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఈ చిన్నది ప్రస్తుతం వరసగా సినిమాలు చేస్తున్నట్లు టాక్, ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అందాల తారా, తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఈ చిన్నది ప్రస్తుతం వరసగా సినిమాలు చేస్తున్నట్లు టాక్, ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అందాల తారా, తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ ఎరుపు రంగు చీరలో అచ్చం మహాలక్షిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ ఎరుపు రంగు చీరలో అచ్చం మహాలక్షిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు

## 'నా డిక్షనరీలో అలాంటి వాటికి చోటులేదు' అఖండ 2 తాండవం ఈవెంట్‌లో బాలయ్య కామెంట్స్




సింహా, లెజెండ్, అఖండ తర్వాత బాలయ్య, బోయపాటి శ్రీనుల కాంబినేషన్ లో వస్తోన్న మరో సినిమా అఖండ 2 : తాండవం. గతంలో సంచలన విజయం సాధించిన అఖండ సినిమాకు ఇది సీక్వెల్. జగపతి బాబు, ఆది పినిశెట్టి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా దీనిలోని అఖండ తాండవం పాటను విడుదల చేశారు మేకర్స్. ముంబయిలో జరిగిన ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో బాలకృష్ణ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నేను ఉదయమే 3 గంటలకు లేస్తాను.. పూజలు చేస్తాను.. మూడుసార్లు హిందుపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాను. అభిమానులతో నాకున్న అనుబంధం ఎవరూ విడదీయరానిది. నేను చేసిన 4 సినిమాలు వరసగా విజయం సాధించాయి.. అఖండ నుంచి స్టార్ట్ అయింది.. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకూ మహారాజ్ అన్నీ విజయాలే.. ఇప్పుడు అఖండ తాండవం వస్తుంది.. సెకండ్ ఇన్నింగ్స్ షురూ అయిందని చెప్తున్నారు. ఈశ్వరుడి కృపతో ముందుకు వెళ్తున్నా.. నా డిక్షనరిలోనే సెకండ్ ఇన్నింగ్స్ అనేది లేదు.. సనాతన ధర్మం, హిందూ ధర్మం గొప్పతనం గురించి అఖండ 2లో చూస్తారు. నిజాయితీగా నడువు.. ధర్మంగా బతుకు.. అన్యాయం ముందు తలవంచకు.. ఇదే అఖండ 2. డైరెక్టర్ బోయపాటితో హ్యాట్రిక్ ఉంది.. మేం ఎక్కువగా మాట్లాడుకోం.. కేవలం 130 రోజుల్లో సినిమా పూర్తి చేసాం.. గౌతమీపుత్ర శాతకర్ణి సినిమాను 73 రోజుల్లోనే పూర్తి చేసాం.. నాకు వేగంగా సినిమాలు చేయడమే ఇష్టం. అన్‌స్టాపుబల్ ప్రోగ్రామ్‌కు చిన్న బ్రేక్ ఇచ్చా.. త్వరలోనే మళ్లీ స్టార్ట్ చేస్తా' అని బాలయ్య చెప్పుకొచ్చారు. దే ఈవెంట్ లో తమన్ మాట్లాడుతూ.. 'బాలయ్య గారి పాటలు అంటే ఛార్ట్ బస్టర్స్ కాదు హార్ట్ బస్టర్స్. సొసైటీలో, సినిమాల్లో ఆయన లెజెండ్. ఇది బ్యాలెన్స్ చేయడం కష్టం.. కానీ ఆయన చేస్తున్నాడు. ఆయనపై ఉన్న ప్రేమను మ్యూజిక్ రూపంలో ఇస్తున్నాను. ఈ సినిమా 250 కోట్లు వసూలు చేస్తుంది. అఖండ పార్ట్ 5 వరకు ఉంది స్క్రిప్ట్. గత 45 రోజులుగా నిద్ర లేకుండా పని చేస్తున్నాను నేను. బాలయ్య, బోయపాటి అంటే 500 రూపాయలు పెట్టి ఇంటర్వెల్ చూసి రావచ్చు. వాళ్లిద్దరికి కెమికల్ కాంబినేషన్, ఫిజికల్ స్టడీ లాంటిది. పాన్ ఇండియా, పాన్ వరల్డ్ కాదు.. అఖండ 2 ప్యాన్ యూనివర్స్ ఫిల్మ్.. ఎందుకంటే ఇది గాడ్స్ ఫిల్మ్' అని అన్నారు. డైరెక్టర్ బోయపాటి శీను మాట్లాడుతూ.. 'ముంబై కల్చరల్ రన్ వే ఆఫ్ సినిమా.. అందుకే దీన్ని సెలెక్ట్ చేసుకున్నాం. ఇక్కడ మొదలుపెడితే దేశమంతా ప్రమోషన్ పాకుతుందని మాకు తెలుసు. ఇది సినిమా కాదు భారతదేశ ఆత్మ. ఒక్కసారి సినిమా చూసాక మనం ఇంకా మాట్లాడుకుందాం' అని అన్నారు. నిర్మాత గోపీ మాట్లాడుతూ.. 'ప్యాన్ ఇండియన్ హిట్ కోసం చూస్తున్నపుడు ముంబైను మించిన ప్రమోషనల్ ప్లాట్ ఫామ్ లేదు.. అందుకే ఇక్కడ్నుంచి స్టార్ట్ చేసాం. సనాతన ధర్మం గురించి తీసింది ఈ సినిమా.. దేశం నలుమూలలా వెళ్లాలి.. నార్త్ మీడియా కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.


## కారు చీకట్లో అందాల వెలుగులు



అందాల ముద్దుగుమ్మ ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా చీకటిలో చందమామలా కనిపించి తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్, లుక్స్‌తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీకటిలో తన అందాలతో వెలుగులు విరజిమ్ముతూ.. తన ఫ్యాన్స్‌కు అందాలవిందునిచ్చింది. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్, లుక్స్‌తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీకటిలో తన అందాలతో వెలుగులు విరజిమ్ముతూ.. తన ఫ్యాన్స్‌కు అందాలవిందునిచ్చింది. ఆలియా భట్ స్టార్ కిడ్‌గా బాలీవుడ్‌లోకి అడుగు పెట్టి, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. వరసగా సినిమాలు చేస్తూ, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఆలియా భట్ స్టార్ కిడ్‌గా బాలీవుడ్‌లోకి అడుగు పెట్టి, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. వరసగా సినిమాలు చేస్తూ, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ బ్యూటీ బాలీవుడ్‌లో చాలా సినిమాల్లో నటించి , మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ,కాంబినేషన్‌లో వచ్చిన ఆర్ ఆర్ ఆర్ సినిమా ద్వారా తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది. ఈ మూవీలో ఈ అమ్మడు అచ్చం పల్లెటూరి అమ్మాయిలా రెడీ, తన నటన, అందంతో అందరిని కట్టిపడేసింది. అయినప్పటికీ ఈ బ్యూటీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. ఈ బ్యూటీ బలీవుడ్‌లో చాలా సినిమాల్లో నటించి , మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ,కాంబినేషన్‌లో వచ్చిన ఆర్ ఆర్ ఆర్ సినిమా ద్వారా తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది. ఈ మూవీలో ఈ అమ్మడు అచ్చం పల్లెటూరి అమ్మాయిలా రెడీ, తన నటన, అందంతో అందరిని కట్టిపడేసింది. అయినప్పటికీ ఈ బ్యూటీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. దీంతో ఈ చిన్నది బాలీవుడ్‌లోనే వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీకటిలో తన అందాలతో అభిమానులను ఆగం చేస్తుంది. దీంతో ఈ చిన్నది బాలీవుడ్‌లోనే వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీకటిలో తన అందాలతో అభిమానులను ఆగం చేస్తుంది. చీకటిలో వెలుగునిచ్చేలా తన డ్రెస్‌తో , గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. చీకటిలో వెలుగునిచ్చేలా తన డ్రెస్‌తో , గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## బాల్య జ్ఞాపకాలతో ఎమోషనల్ ఎపిసోడ్




ఎబిగ్ బాస్ తెలుగు 9లో శుక్రవారం ప్రసారమైన ఎపిసోడ్ పూర్తిగా బాలల దినోత్సవ స్పెషల్‌గా సాగింది. ఈ సందర్భంగా బిగ్ బాస్ కంటెస్టెంట్ల చిన్నప్పటి ఫోటోలను చూపించి, వాటి వెనుక ఉన్న జ్ఞాపకాలను పంచుకోవాలని సూచించారు. ఈ ఎపిసోడ్‌లో ఇమ్మాన్యుయెల్, సుమన్ శెట్టి, కళ్యాణ్‌తో పాటు కెప్టెన్‌గా ఉన్న తనూజ కూడా ఎమోషనల్ అయ్యారు. తమ చిన్నప్పటి బాధలు, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకుంటూ పలువురు కన్నీళ్లు పెట్టుకున్నారు. తనూజ తన చిన్నప్పటి జీవితాన్ని గుర్తుచేసుకుంటూ హౌజ్‌ను కంటతడిపెట్టింది. తమ కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు కావడంతో, వారిని పెంచడం కష్టమేనని బంధువులు తరచూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం జరిగేదని ఆమె తెలిపింది. దీన్ని మనసుకు తీసుకున్న తనూజ తండ్రి, చదువులకంటే పెళ్లి చేయడమే మంచిదని భావించారు . ఈ పరిస్థితుల్లో తమ అమ్మ ధైర్యంగా నిలిచి, తమ భవిష్యత్తు పాడుకాకుండా తగు చర్యలు తీసుకున్నట్టు తనూజ ఎమోషనల్ అవుతూ చెప్పింది. ఎవరికీ తెలియకుండా చిన్న చెల్లిని అమ్మమ్మ ఇంటికి పంపి, తనూజను, మరో చెల్లిని తీసుకుని హైదరాబాద్‌కు వచ్చి, అక్కడే పని చేస్తూ చదివించిందని భావోద్వేగంతో గుర్తుచేసుకుంది. ఆ తరువాత నాన్నతో సంబంధాలు మెరుగుపడి మళ్లీ ఇంటికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా పంచుకుంది. తనూజ మాట్లాడుతూ, "నేను ఈ స్థాయికి రావడానికి కారణం మా అమ్మే. ఆమె నా హీరో%ॐ% నా సావిత్రినే నా హీరో" అని చెప్పినప్పుడు హౌజ్‌లోని అందరూ మౌనంగా ఉంటూ కాస్త ఎమోషనల్ అయ్యారు. అయితే తనూజ కెప్టెన్ అయ్యాక, భరణి ఆమెను ఎత్తుకుని సెలబ్రేషన్ చేయడం చూసి దివ్య అలిగింది. "నేను కెప్టెన్ అయినప్పుడు నన్నెత్తుకున్నావా?" అంటూ ప్రశ్నించింది. దీనికి భరణి, "ఆమె క్లోజ్, నువ్వు అంత క్లోజ్ కావు" అని చెప్పడంతో దివ్య కొంచెం ఆగ్రహంతో అక్కడి నుండి వెళ్లిపోయింది. ఇక ఎపిసోడ్ ఫన్నీ యాక్షన్స్ హౌజ్‌లో నవ్వులు పూయించాయి. ఈ ఎపిసోడ్ మొత్తం భావోద్వేగాలు, ఫన్, డ్రామాతో మేళవించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. బిగ్ బాస్ తెలుగు 9 పదో వారం మరింత ఇంట్రెస్టింగ్‌గా మారుతుందని స్పష్టమవుతోంది.

# బెట్టింగ్ యాప్ కేసు

ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా నేడు అక్రమ బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణ నిమిత్తం సిట్ (%ూ× –% ప్రత్యేక దర్యాప్తు బృందం) ముందు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంలో పలువురు సినీ ప్రముఖులకు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి సమాచారం తెలుసుకునేందుకు సిట్ అధికారులు గతంలో రానాకు నోటీసులు జారీ చేశారు. సిట్ కార్యాలయంలో ఈరోజు రానాను అధికారులు ప్రశ్నించనున్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ల ప్రచారం లో రానా పాత్ర ఏమైనా ఉందా, లేదా ఈ యాప్‌ల నిర్వాహకులతో ఆయనకు ఏమైనా ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు విచారణ జరపనున్నారు. రానా విచారణ అనంతరం ఈ కేసులో మరిన్ని




కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇంతకుముందే ఈ కేసులో నటులు విజయ్ దేవరకొండతో పాటు ప్రకాశ్ రాజ్‌ని సిట్ విచారించింది.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com